మానేరు కట్టపై మెరిసే గూడు

కరీంనగర్ నగర శివారులో చేపట్టిన మానేరు రివర్ ఫ్రంట్ రెండో దశ పనులు ఆగిపోయాయి. అసంపూర్తిగా నిలిచిన కట్టపై జలాశయంలో బాతులు పెంచేవారు రంగుల కవర్లతో షెడ్డు వేశారు. ఓవైపు వాన నుంచి బాతులకు రక్షణగా గుడిసె వేయగా మరోవైపు ఆరు బయట తిరిగేందుకు వీలుగా కంచె ఏర్పాటు చేయగా చూపరులను ఆకట్టుకుంటున్నాయి.

-ఈనాడు, కరీంనగర్
(న్యూస్‌టుడే, కరీంనగర్ పట్టణం)

నీట్ పీజీ అభ్యర్థులకు కలెక్టరేట్‌లో హెల్ప్ లైన్

కరీంనగర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో ఆదివారం జరిగే నీట్-పీజీ-2026 పరీక్ష నిర్వహణకు సంబంధించి అభ్యర్థుల నుంచి కాల్స్ స్వీకరణకు కలెక్టరేట్‌లో హెల్ప్‌లైన్ ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ చిత్రా మిశ్రా ఒక ప్రకటనలో తెలిపారు. అవసరమైన సమాచారం, వివరణ అందించటానికి టోల్‌ఫ్రీ నంబరు 0878-2997247 అందుబాటులో ఉంటుందని ఆమె పేర్కొన్నారు.

కదలని దైన్యం.. కనిపించదా వైకల్యం

మంచానికే పరిమితమైనా అందని చేయూత

న్యూస్‌టుడే, గంగాధర

చిన్నారి రజితకు అన్నం తినిపిస్తున్న తల్లిదండ్రులు హారిక, వెంకటి

రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేద కుటుంబం.. సొంతూరులో ఉపాధి కరవై వలస వచ్చి బంధువుల ఇంట్లో తలదాచుకుంటోంది.. ముగ్గురు కూతుళ్లను పోషించుకోవడానికి దంపతులు రెక్కలు ముక్కలు చేసుకుంటున్నారు. చిన్న కూతురు పుట్టుకతోనే వైకల్యం బారిన పడి మంచానికే పరిమితమైంది. కదలిక లేని, మాట్లాడలేని ఆ పాపకు అన్నీ మంచంపైనే. ఆధార్ చిరునామా మారకపోవడంతో సదరమ్ ధ్రువపత్రం రాలేదు. దీంతో చేయూత పింఛనుకూ నోచుకోవడం లేదు.

ఉపాధి లేక ఊరు విడిచి..

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అయోధ్యకు చెందిన ఇడగొట్టి హారిక, వెంకటి దంపతులకు ముగ్గురు కూతుళ్లు. గ్రామంలో ఉపాధి లేక 12 ఏళ్ల కిందట గంగాధర మండలం వెంకటాయపల్లిలోని బంధువుల వద్దకు వలస వచ్చారు. ఇక్కడే బండ రాళ్లు కొడుతూ జీవనం సాగిస్తున్నారు. బంధువులకు చెందిన ఓ గదిలో నివాసం ఉంటున్నారు. వీరి మూడో కూతురు రజిత(13) పుట్టిన సమయంలో పచ్చ కామెర్ల వ్యాధికి గురై నరాల బలహీనతతో కాళ్లు, చేతులు చచ్చుబడిపోయాయి. చూపు మందగించిందని వైద్యులు చెప్పారని తల్లిదండ్రులు వాపోయారు. రజిత వైద్యానికి అప్పట్లోనే రూ.50 వేలు ఖర్చు చేశారు. ఉన్నన్ని రోజులు మంచానికే పరిమితమని, సేవ చేయాల్సిందేనని వైద్యులు చెప్పారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

చదువుకోవాల్సిన వయసులో పనికి..

పేదరికంతో పెద్ద కూతుళ్లు గీతాంజలి, రాధికలను పదో తరగతితోనే చదువు ఆపేశారు. తల్లీ కూతుళ్లు కూలీ పనులకు వెళ్లాల్సి వస్తోంది. ముగ్గురిలో ఒకరు రజితకు సేవలందించడానికి ఇంటి వద్దే ఉండాల్సి వస్తోంది. కూర్చోవడానికి కూడా రజిత శరీరం సహకరించకపోవడంతో భోజనంతో పాటు అన్నీ మంచంలోనే చేయాల్సి వస్తోందని ఆవేదన చెందారు. బాలికకు అయోధ్యలోనే ఆధార్ కార్డు రాగా వెంకటాయపల్లిలోని చిరునామాకు మార్చేందుకు ఆమె వేలిముద్రలు, కళ్లతో బయోమెట్రిక్ కావడం లేదు. ఫలితంగా సదరమ్ వైద్య ధ్రువీకరణ పత్రం జారీ కాక పింఛను మంజూరు కావడం లేదని ఆందోళన చెందుతున్నారు.

బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే భరోసా

రజిత దుస్థితి తెలుసుకున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం శనివారం ఆమెను పరామర్శించి కుటుంబానికి భరోసా ఇచ్చారు. దివ్యాంగుల పింఛను మంజూరు చేసి ఆదుకోవాలని ఎంపీడీవో రాముకు చరవాణి ద్వారా సూచించారు. భవిష్యత్తులోనూ బాధిత కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని తెలిపారు.

అయినవారేగా.. అర్హతలదేముంది?

తప్పుడు ధ్రువపత్రాలతో వైద్యారోగ్య శాఖలో ఉద్యోగం

ఈనాడు డిజిటల్, కరీంనగర్

జిల్లా వైద్యారోగ్య శాఖ (డీఎంహెచ్‌వో) కార్యాలయంలో దరఖాస్తుల పరిశీలన నుంచి ఉద్యోగ నియామకం వరకు అక్రమాలు చోటుచేసుకున్నాయి.. నిబంధనలు పాతిపెట్టి, నకిలీ విద్యార్హత ధ్రువపత్రాలు సమర్పించిన వారికి ఉద్యోగం కట్టబెట్టి, అర్హులకు అన్యాయం చేశారు. ఒప్పంద, పొరుగు సేవల ప్రాతిపదికన 'నేషనల్ హెల్త్ మిషన్' కింద పలు పోస్టులకు 2024లో నోటిఫికేషన్ విడుదల చేశారు. ఇందులోని ఓ జిల్లా స్థాయి ఉద్యోగానికి ఎంబీఏతోపాటు సంబంధిత వైద్య విభాగంలో ఏడాది అనుభవంతో పీజీ డిప్లొమా అర్హతలు అడిగారు. ఈ ఉద్యోగానికి జిల్లా స్థాయిలో పనిచేసిన అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యం ఉంటుందని పేర్కొన్నారు. ఉద్యోగం పొందిన వ్యక్తి 2018 మే నెలలో తమిళనాడులోని అన్నామలై విశ్వవిద్యాలయం ద్వారా 'పీజీ డిప్లొమా ఇన్ హెల్త్ మేనేజ్‌మెంట్' పూర్తి చేసినట్లు ధ్రువపత్రాలు సమర్పించారు. అయితే, యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) నిబంధనల ప్రకారం ఆ వర్సిటీకి దూరవిద్య ద్వారా ఈ కోర్సు నిర్వహించడానికి 2014-15 వరకే అనుమతులు ఉండటం గమనార్హం. విశ్వవిద్యాలయం అక్రమాలకు పాల్పడటంతో యూజీసీ అనుమతులను రద్దు చేస్తూ 2015లో గెజిట్ నోటిఫికేషన్ కూడా విడుదల చేసింది. చట్టబద్ధత లేని, రద్దయిన కోర్సు ధ్రువపత్రాలను అసలైనవిగా ఆమోదించి ఉద్యోగం ఇవ్వడం వెనుక పెద్దయెత్తున ఆమ్యామ్యాలు చేతులు మారాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

అన్ని మార్గాల్లో అక్రమాలు

అర్హులైన అభ్యర్థులను తొక్కిపెట్టేందుకు కులం, విద్యార్హతల వివరాలను సైతం రికార్డుల్లో మార్పిడి చేశారు. ప్రొవిజనల్ జాబితాలోనూ ఆ వ్యక్తికి అనుకూలంగా కులం రిజర్వేషన్ వివరాలను మార్చారు. మెరిట్ జాబితాలోనూ ఉద్యోగం పొందిన వ్యక్తి కంటే సుమారు పది మందికిపైగా అభ్యర్థులు ముందున్నారు. పలువురికీ పీజీడీసీఏ అర్హత ఉంది. ఉద్యోగం పొందిన వ్యక్తికి మాత్రం కేవలం ఎంఎస్ ఆఫీస్ మాత్రమే విద్యార్హత ఉంది. అది కూడా మొదటి జాబితాలో లేకుండా ప్రొవిజినల్ జాబితాలో ఉండటం గమనార్హం. ఓ సీనియర్ అసిస్టెంట్‌తోపాటు ఉన్నతాధికారులు ఈ నియామకంలో కీలక పాత్ర పోషించినట్లు సమాచారం. అర్హులై ఉండీ ఉద్యోగం రాని ఒకరు ఈ విషయమై సమాచార హక్కు చట్టం ద్వారా వివరాలు సేకరించారు. ఏడాది కిందటే కలెక్టర్‌కు ఫిర్యాదు అందగా సమగ్ర విచారణకు ఆదేశించారు. వైద్యారోగ్య శాఖ అధికారులు మాత్రం తూతూ మంత్రం విచారణ జరిపి వ్యవహారం సద్దుమణిగేలా చేసినట్లు సమాచారం. పక్కా ఆధారాలతో ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు లేకపోవడంతో ఉద్యోగ నియామకాల్లో ఇంకెన్ని అక్రమాలు జరుగుతున్నాయో అన్న అనుమానాలు కలుగుతున్నాయి.

నా హయాంలో జరగలేదు

'నేను బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి అక్రమ ధ్రువపత్రాల ద్వారా ఎవరికీ ఉద్యోగాలు ఇవ్వలేదు. ప్రస్తుతం పలు నియమాకాల పరిశీలన ప్రక్రియ పూర్తి పారదర్శకంగా, నిబంధనల ప్రకారం జరుగుతోంది. దీనిపై జిల్లా కలెక్టర్‌కు ఎప్పటికప్పుడు రిమార్కులతో కూడిన పూర్తి వివరాలను నివేదిస్తున్నాం. ఎక్కడైనా అక్రమాలు జరిగినట్లు ఆధారాలతో సహా ఫిర్యాదు చేస్తే తప్పకుండా పరిశీలించి చట్టపరమైన చర్యలు తీసుకుంటాం'

- డా.రాజగోపాల్‌రావు, జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి

ఆసుపత్రి నూతన భవనాన్ని ప్రారంభిస్తున్న బ్రిగేడియర్ ఎస్.రాజీవ్, అతిథులు

మాజీ సైనికుల ఆసుపత్రి నూతన భవనం ప్రారంభం

కరీంనగర్ క్రీడా విభాగం, న్యూస్‌టుడే: కరీంనగర్‌లో నిర్మించిన మాజీ సైనికుల ఆసుపత్రి నూతన భవనాన్ని శనివారం బ్రిగేడియర్ ఎస్. రాజీవ్ ప్రారంభించారు. కల్నల్ శశిభూషణ్‌సింగ్, కల్నల్ ఉపేంద్ర వర్మ, మాజీ సైనికుల ఆసుపత్రి, కరీంనగర్ జిల్లా మాజీ సైనికుల వెల్ఫేర్ అధికారి నరోత్తమరెడ్డి, 44వ డివిజన్ కార్పొరేటర్ కవిత-బుచ్చిరెడ్డి, మాజీ సైనికుల అధ్యక్షుడు మోహన్, కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రీ ప్రైమరీ.. వసతులేవి మరి?

నేలపైనే..

న్యూస్‌టుడే, శంకరపట్నం: కరీంపేట్, ఎరడపల్లి, చింతలపల్లి, రాజాపూర్ గ్రామాలలో ఇటీవల ప్రీ ప్రైమరీ పాఠశాలలు ప్రారంభించారు. రెండు నెలలు గడుస్తున్నా ఎలాంటి బోధనా సామగ్రి సరఫరా కాలేదు. నేలపైనే కూర్చోబెట్టి చదువు చెబుతున్నారు. ఆట వస్తువులూ లేవు.

కరీంపేట్‌లో నేలపై కూర్చొన్న చిన్నారులు

పరిశీలన

చిన్నారుల మానసిక వికాసానికి పూర్వ ప్రాథమిక విద్య కీలకం. కానీ, ప్రభుత్వ ప్రీ ప్రైమరీ బడులు వసతులు లేమితో కొట్టుమిట్టాడుతున్నాయి. ఆట వస్తువులు, కూర్చునేందుకు బెంచీలు, ఇతర సామగ్రి లేవు. ఇది వారి చదువులపై తీవ్ర ప్రభావం చూపిస్తోంది. శనివారం న్యూస్‌టుడే పలు పాఠశాలలను పరిశీలించగా సమస్యలు వెలుగు చూశాయి.

ఆట వస్తువులు ఏవీ?

న్యూస్‌టుడే, హుజూరాబాద్ గ్రామీణం: హుజూరాబాద్ మున్సిపల్ పరిధి కొత్తపల్లి- ఇందిరానగర్‌లోని ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రీ ప్రైమరీని ఏర్పాటు చేశారు. 16 మంది చిన్నారులున్నారు. ఓ శిక్షకురాలితో పాటు ఆయాను నియమించారు. ఎలాంటి క్రీడా సామగ్రి అందలేదు. బెంచీలు లేకపోవటంతో నేలపైనే కూర్చుంటున్నారు.

అసౌకర్యాలకు నిలయం

జమ్మికుంట మండలంలోని కోరపల్లి, మోత్కులగూడెం, మాచనపల్లి, నాగంపేటలో ప్రీ ప్రైమరీలను ప్రారంభించారు. కోరపల్లిలో 28 విద్యార్థులు నమోదయ్యారు. విద్యార్థులకు సామగ్రి, కుర్చీలు, ప్లేట్లు, ఏకరూప దుస్తులు, బ్యాగ్‌లు, పలకలు వంటి వసతులు సమకూర్చలేదు. ప్రస్తుతం విద్యార్థులు కిందనే కూర్చుంటున్నారు. తరగతి గది కూడా ప్రాథమిక పాఠశాలకు సంబంధించినదే కేటాయించారు. మోత్కులగూడెం, మాచనపల్లి, నాగంపేటలోనూ చిన్నారులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం నిధులు కేటాయించగానే సౌకర్యాలు కల్పిస్తామని మండల విద్యాధికారి హేమలత చెప్పారు.

న్యూస్‌టుడే, జమ్మికుంట

కోరపల్లి పాఠశాలలో..

నేడు కరీంనగర్‌లో హెచ్‌సీఏ బాధ్యుల పర్యటన

కరీంనగర్ క్రీడా విభాగం, న్యూస్‌టుడే: హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ బాధ్యులు ఆదివారం కరీంనగర్‌లో పర్యటించనున్నారు. హెచ్‌సీఏ క్రికెట్ ఆపరేషన్స్ కమిటీ(సీవోసీ) అధ్యక్షుడు, మాజీ క్రికెటర్ అంబటి రాయుడు, హెచ్‌సీఏ బాధ్యుడు శేషనారాయణ జిల్లా క్రికెట్ సంఘం ఆధ్వర్యంలోని అలుగునూరులోని వెల్చాల జగపతిరావు మెమోరియల్ క్రికెట్ గ్రౌండ్ అండ్ అకాడమీని సందర్శిస్తారు. మైదానం, శిక్షణ సౌకర్యాలు, మౌలిక వసతులను పరిశీలించి కరీంనగర్‌లో హెచ్‌సీఏ క్రికెట్ అకాడమీ ఏర్పాటుకు అవకాశాలపై అంచనా వేయనున్నట్లు సమాచారం.

ఎంట్రెన్స్ లేకున్నా B.Ed.
వాయిదా ఫీజులు
మేనేజ్‌మెంట్ సీట్స్
JN కాలేజి
వేములవాడ
✆: 92469 32088

SREE RAGHAVENDRA
B.Ed & B.P.Ed
COLLEGES, ARMOOR,
NIZAMABAD DIST.
Without Entrance
Seats available
9440090131
9966962792
9885285343

ITI SPOT ADMISSIONS
ప్రభుత్వం నిర్ణయించిన ఫీజుల ప్రకారం సం॥మునకు రూ. 16,500/- మాత్రమే. ఈ క్రింది కోర్సులలో ప్రవేశం గలదు. 1) ఫిట్టర్, 2) ఎలక్ట్రానిక్ మెకానిక్ 3) ఎలక్ట్రీషియన్ 4) ప్లంబర్ 5) డీజిల్ మెకానిక్, 6) డ్రాఫ్ట్‌మెన్ సివిల్.
నోట్: COPA (కంప్యూటర్) కోర్సు 1 సం॥కు రూ. 13,200/-లు మాత్రమే.
మిగతా వివరాలకు
మార్కొని ITI, నల్లగొండ
శ్రీ శారద ITI, మిర్యాలగూడ
Cell: 98482 45036, 94900 97071, 94404 05112

ఇంటి బెంగ వీడేలా.. ఉన్నతంగా ఎదిగేలా 6 లో

ఉపాధికి ఊతం.. పథకాలతో ప్రోత్సాహం

నేడు జాతీయ చిన్న పరిశ్రమల దినోత్సవం

న్యూస్‌టుడే, తెలంగాణచౌక్

స్వయం ఉపాధి అవకాశాలు పెంచడం, తయారీ వ్యవస్థను ప్రోత్సహించడమే లక్ష్యంగా కేంద, రాష్ట్ర ప్రభుత్వాలు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు రాయితీపై రుణాలు అందిస్తున్నాయి. ఆదివారం జాతీయ చిన్నతరహా పరిశ్రమల దినోత్సవం సందర్భంగా జిల్లాలో అందుబాటులోని అవకాశాలపై 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం.

1954లో ప్రభుత్వం చిన్నతరహా పరిశ్రమల బోర్డును ఏర్పాటు చేసింది. ఇది పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన సలహాలు, సూచనలు అందిస్తోంది. రూ.10 కోట్ల వరకు పెట్టుబడి పెట్టి రూ.50 కోట్ల టర్నోవర్ ఉన్న వాటిని చిన్నతరహా పరిశ్రమలుగా కేంద్రం ప్రకటించింది. జిల్లాలో అన్ని రకాల పరిశ్రమలు 2,566 ఉండగా ఇందులో సూక్ష్మ పరిశ్రమలు 1580, చిన్నతరహా పరిశ్రమలు 450కి పైగా ఉంటాయి. మిగిలినవి మీడియం స్కేల్, ఇతర పరిశ్రమలు.

పద్మనగర్‌లో నిర్వహిస్తున్న ప్యాకింగ్ ప్లాస్టిక్ కవర్ల పరిశ్రమ

అందుబాటులో వనరులు

- వస్త్రాలు, దుస్తులు, ఆహారశుద్ధి, బేకరీలు, మసాలా దినుసులు, కాగితపు సంచులు, హస్తకళలు వంటివి చిన్న తరహా పరిశ్రమల కిందకు వస్తాయి. ఈ పరిశ్రమల ఏర్పాటుకు జిల్లా అనువుగా ఉంది.
- జిల్లాలో ఇప్పటికే గ్రానైట్ కటింగ్, పాలిషింగ్ పరిశ్రమలు, రైస్ మిల్లులు, విత్తనోత్పత్తి, పాల ఉత్పత్తులు, బ్రెడ్ తయారీ, ఫౌల్ట్రీ సీడ్, నూనె తయారీ, ఫిలిగ్రీ తదితర పరిశ్రమలున్నాయి.
- వరి, మొక్కజొన్న, మామిడి, పసుపు, మిర్చి అధిక విస్తీర్ణంలో సాగవుతుండగా చేపలు, కూరగాయలు లభిస్తుండటంతో ఆహార శుద్ధి పరిశ్రమలకు స్థానికంగా మంచి అవకాశాలున్నాయి.

రాయితీపై రుణాలు

- పరిశ్రమల ఏర్పాటుకు ముందుకొచ్చే వారికి కేంద్ర ప్రభుత్వం పీఎంఈజీపీ ద్వారా గ్రామీణ, పట్టణ ప్రాంతాలను బట్టి 25 నుంచి 35 శాతం రాయితీ ఇస్తోంది.
- చిరు వ్యాపారులకు పీఎం ముద్ర యోజన పేరుతో రూ.50 వేల నుంచి రూ.10 లక్షల వరకు ఎలాంటి పూచీకత్తు లేకుండా రుణాలు అందజేస్తున్నారు. సాంకేతికత ఆధునికీకరణలో భాగంగా పాత యంత్రాల స్థానంలో కొత్తవి బిగించుకుంటే కొనుగోళ్లపై 15 శాతం రాయితీ వర్తిస్తుంది.
- రాష్ట్ర ప్రభుత్వం ఎంఎస్ఎంఈ ద్వారా మూలధన పెట్టుబడిపై రాయితీ, విద్యుత్తు ప్రోత్సాహకాలు, భూమి ధరపై రాయితీ, టర్మ్ లోన్లపై వడ్డీ రాయితీ, మార్కెటింగ్ సహాయం, మహిళా పారిశ్రామికవేత్తలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు అందిస్తోంది.

అవగాహనతో రాణించవచ్చు

పీఎంఈజీపీ కింద రూ.50 లక్షల రుణం తీసుకొని కరీంనగర్ పద్మనగర్‌లో ప్యాకింగ్ ప్లాస్టిక్ కవర్ల తయారీ పరిశ్రమ ఏర్పాటు చేశాం. దాదాపు 10 మందికి ఉపాధి కల్పిస్తున్నా. బ్రెడ్, బట్టల దుకాణాలు, సూపర్‌మార్కెట్‌లు తదితర దుకాణాలకు కవర్లు సరఫరా చేస్తుంటాం. రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలతో పాటు ఆంధ్రప్రదేశ్, కర్నాటక రాష్ట్రాలకు ఆర్డర్‌పై పంపిస్తుంటాం. ఏర్పాటు చేసే పరిశ్రమ, ఉత్పత్తులకు సంబంధించి అవగాహన ఉండాలి. ముడిసరకు, మార్కెటింగ్ తదితర అంశాలపై మెలకువలు నేర్చుకుంటే ఈ రంగంలో రాణించడం పెద్ద కష్టమేమీ కాదు.

-రాచమల్ల సునీత, పరిశ్రమ యజమాని

పాఠశాల నిర్వహణ ఇంత అధ్వానమా!

జిల్లా పరిశీలకుడు లింగయ్య ఆగ్రహం

గ్రంథాలయం గదిలో అపరిశుభ్రతపై ప్రశ్నిస్తున్న జిల్లా పరిశీలకుడు లింగయ్య

కరీంనగర్ విద్యావిభాగం, న్యూస్‌టుడే: కరీంనగర్ మంకమ్మతోటలోని పీఎంశ్రీ ప్రభుత్వ ధన్గర్‌వాడి ఉన్నత పాఠశాల నిర్వహణ తీరుపై రాష్ట్ర పరిశీలకుడు, ఓపెన్ స్కూల్ సొసైటీ డైరెక్టర్ కందిమళ్ల లింగయ్య తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. తాను వస్తున్నట్లు ముందస్తుగా సమాచారం ఉన్నా ఆ సమయానికి పరిశీలించే గదుల తాళాలు తీయకపోవడం, సకాలంలో బాధ్యులు స్పందించకపోవడం, గదుల నిర్వహణ విషయమై ఆయన అసహనం వ్యక్తం చేశారు. జిల్లాలో పీఎంశ్రీ పథకం కింద ఎంపికైన పాఠశాలల్లో అమలవుతున్న కార్యక్రమాలు, ఏర్పాటు చేసిన వసతులను శనివారం ఆయన పరిశీలించారు. ధన్గర్‌వాడి పాఠశాలలో సైన్స్ ల్యాబ్, అటల్ టింకరింగ్ ల్యాబ్, వొకేషనల్ విద్య గదులు సరిగా లేకపోగా వాటి వినియోగంపై ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. గ్రంథాలయం గది దుమ్ముతో అధ్వానంగా ఉండటంతో ఉపాధ్యాయులపై అసహనం వ్యక్తం చేశారు. పాఠశాలలో 20 మంది ఉపాధ్యాయులుండగా విద్యార్థుల సంఖ్యతో చూస్తే ఆరుగురు అదనంగా ఉన్నారని, అలాంటప్పుడు వసతుల నిర్వహణ ఇలాగే ఉంటుందా? అని ప్రశ్నించారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులు, కేంద్రం నుంచి వచ్చిన నిధులతో నిర్వహించిన కార్యక్రమ వివరాలు, వృత్తి విద్యా కోర్సుల నిర్వహణ రికార్డులను తనిఖీ చేశారు. ఎంఈవో భద్రయ్య, ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలకు ఉచిత విద్యుత్తు

కరీంనగర్ కొత్తపల్లి, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కేంద్రాలకు ఉచిత విద్యుత్తు సౌకర్యం కల్పించేందుకు సంస్థ ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని ఎన్‌పీడీసీఎల్ కరీంనగర్ సర్కిల్ ఎస్ఈ ఆర్.రవీందర్ ఓ ప్రకటనలో తెలిపారు. సర్కిల్ పరిధిలోని మొత్తం 379 కేంద్రాలకు కనెక్షన్లు ఇచ్చినట్లు చెప్పారు. దీంతో ఫ్యాన్లు, లైట్లు, తాగునీటి మోటార్లు, ఇతర విద్యుత్తు పరికరాలు సక్రమంగా వినియోగించుకునే అవకాశం ఏర్పడుతుందన్నారు.

JYOTHISHMATHI
INSTITUTE OF TECHNOLOGY & SCIENCE (AUTONOMOUS)
Nustulapur, Karimnagar-505527, e-mail: careers@jits.ac.in, Cell : 9177553535
WALK-IN-INTERVIEW
Eligible candidates may attend an interview alongwith latest resume, all educational qualifications and experience certificates for the following posts from 31-08-2026 to 03-09-2026 at college office.
Office Assistant / Accounts Manager / Accountants / Exam Branch Asst / Front Desk Executives / Physical Director / Librarian / Electrician / Maintenance Supervisor / Attenders / Security Guards / Sweepers
Sd/- CHAIRMAN

ది కరీంనగర్ సహకార అర్బన్ బ్యాంకు లి., కరీంనగర్
రి.నెం. 1123/టి.డి. తేది: 29-08-2026
ప్రధాన కార్యాలయము: కరీంనగర్, బ్రాంచిలు: జగిత్యాల, మధురానగర్ (గంగాధర X రోడ్)
మహాజన సభ (సర్వసభ్య సమావేశము) నోటీసు
ది కరీంనగర్ సహకార అర్బన్ బ్యాంకు లి., కరీంనగర్ యొక్క మహాజన సభ (సర్వసభ్య సమావేశము) తేది: 13-09-2026 ఆదివారం రోజున ఉదయం 11-00 గం॥లకు శ్రీ గడ్డం విలాస్‌రెడ్డి, పి.ఐ.సి. ఛైర్మన్ గారి అధ్యక్షతన డా॥ బి.ఆర్.అంబేద్కర్ స్టేడియం, కరీంనగర్ నందు జరుపబడును.
కావున బ్యాంకు గౌరవ సభ్యులు ఈ 'మహాజన సభ' సమావేశమునకు హాజరు కావలసినదిగా కోరుచున్నాము.
చర్చనీయాంశములు:
1. 2025-2026 సంవత్సరము (01-04-2025 నుండి 31-03-2026)నకు చెందిన లావాదేవీలను మరియు ఆడిటెడ్ ఆస్తి అప్పుల పట్టిక మరియు లాభ నష్టముల పట్టిక ఆమోదం గురించి.
2. తేది: 01-07-2025 నుండి 31-08-2026 వరకు సభ్యత్వము నూతనముగా చేర్చుకున్న మరియు విరమించుకొన్న వారి వాటా ధనమును ఆమోదించుట గురించి.
3. 2026-2027 సం॥నకు స్టాట్యుటరీ ఆడిటర్ నియామకం ఆమోదం గురించి.
4. 2027-2028 అంచనా బడ్జెట్ ఆమోదము గురించి.
5. ఇతరములు అధ్యక్షుల వారి అనుమతితో.
పాలకవర్గము వారి అనుమతితో...
ఇట్లు, నునుగొండ శ్రీనివాస్, ముఖ్య కార్యనిర్వహణ అధికారి
కరీంనగర్ కో-ఆపరేటర్ అర్బన్ బ్యాంక్ లి., కరీంనగర్

వాడీవేడిగా నగరపాలిక సమావేశం

మాజీ మేయర్ల మధ్య తీవ్ర వాగ్వాదం ● 180 ఎజెండా అంశాలకు ఆమోదం

కరీంనగర్ కార్పొరేషన్, న్యూస్‌టుడే: కరీంనగర్ నగరపాలక సంస్థ సాధారణ సర్వసభ్య సమావేశం శనివారం వాడీవేడిగా జరిగింది. మేయర్ కొలగాని శ్రీనివాస్ అధ్యక్షతన ఉదయం 11.10 గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం 3.30కి ముగిసింది. మొత్తం ఎజెండా అంశాలు 180 ఉండగా మరో 150కి పైగా టేబుల్ ఎజెండా అంశాలు రాగా అన్నింటినీ ఆమోదించారు. ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు డివిజన్లలో పెండింగ్ పనులు, మౌలిక వసతుల కల్పనపై ప్రస్తావించారు. పారిశుద్ధ్య పనుల కోసం ప్రతి డివిజన్‌లో అదనంగా ఇద్దరు కార్మికులను తీసుకోవాలని సభ్యులు కోరడంతో ఆ మేరకు తీర్మానించినట్లు డిప్యూటీ మేయర్ సునీల్‌రావు చెప్పారు. సమావేశంలో కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, అదనపు కమిషనర్ అయాజ్, డిప్యూటీ కమిషనర్ వేణుమాధవ్, సహాయ కమిషనర్ రాజమనోహర్, ఇన్‌ఛార్జి ఈఈ లచ్చిరెడ్డి, డీసీపీ బషీర్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మేయర్ శ్రీనివాస్, హాజరైన కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు

ఏకవచన సంబోధనతో రగడ

సమావేశం ముగిసే సమయంలో మాజీ మేయర్లు, కార్పొరేటర్లు రవీందర్‌సింగ్, సునీల్‌రావుల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. రవీందర్‌సింగ్ మాట్లాడుతున్న సమయంలో సునీల్‌రావు అభ్యంతరం తెలిపారు. దీంతో రవీందర్‌సింగ్ ఆగ్రహంతో 'నువ్వెందుకు మాట్లాడుతున్నావు' అనడంతో సునీల్‌రావు తీవ్రంగా స్పందించి ఆయన వద్దకు వెళ్లి ఏకవచన సంబోధనపై నిలదీశారు. ఈ క్రమంలో పరస్పరం పరుష పదజాలంతో దూషించుకున్నారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో కమిషనర్ పోలీసులను లోపలికి పిలిపించారు. మిగతా కార్పొరేటర్లు ఇద్దరికీ సర్దిచెప్పి గొడవ సద్దుమణిగేలా చూశారు.

కార్పొరేటర్లు ఏం మాట్లాడారంటే..

వైద్యుల అంజన్‌కుమార్: ఖాళీ స్థలాల యజమానులకు నోటీసులు ఇవ్వాలి. రూ.70 కోట్ల స్మార్ట్‌సిటీ పనుల డీపీఆర్ తయారు చేసిన తర్వాత సభ్యుల అభిప్రాయాలు తీసుకోవాలి.

బోయినపల్లి ప్రవీణ్‌రావు: అధికారుల నిర్లక్ష్యంతో వివేకానంద విగ్రహ స్థలంపై వివాదం తొలగడం లేదు. ప్రభుత్వ స్థలాలను పరిరక్షించాలి.

పెద్దపల్లి శ్రీలేఖ: వీధి దీపాలు వెలగడం లేదు. నల్లా నీరు 35 నిమిషాల కంటే ఎక్కువ సేపు రావడం లేదు. బయో మెడికల్ వ్యర్థాలు చెత్తలో కలవకుండా చూడాలి.

గంట శ్రీనివాస్: సుభాష్‌నగర్ రహదారి విస్తరించాలి. కుక్కల బెడద తొలగించాలి. టౌన్‌ప్లానింగ్ అధికారులపై చర్యలు తీసుకోవాలి.

ఆకుల నందిని: పని చేయని కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలి. ఆసుపత్రులకు ఎన్‌వోసీ ఇచ్చే సమయంలో తనిఖీలు జరపాలి.

కెరమృశ్రీ: కమాన్ జంక్షన్ వద్ద పనులే చేయడంతో 57వ డివిజన్ ప్రజలకు ఇబ్బంది కలుగుతోంది. గణేశ్‌నగర్ బైపాస్‌లో వేగ నిరోధకాలు ఏర్పాటు చేయాలి.

అర్హత లేకుండా పని చేస్తున్నా పట్టించుకోరా?

ఎంఎల్‌హెచ్‌పీ కాంట్రాక్టు ఉద్యోగి నగరపాలికలో అర్హత లేకుండా, డిప్యుటేషన్ ముగిసినా ఎంహెచ్‌వోగా ఎలా పని చేస్తారని సభ్యుడు రవీందర్‌సింగ్ ప్రశ్నించారు. పార్కు స్థలం కబ్జాపై కోర్టులో సరైన వాదనలు వినిపించకుండా కమిషనర్‌కు నోటీసులు వచ్చేలా వ్యవహరించిన టౌన్‌ప్లానింగ్ ఏసీపీపై చర్యలు తీసుకోవాలన్నారు. స్మార్ట్‌సిటీ పనుల కోసం గతంలోని ఆర్వీ కన్సల్టెన్సీని ఎలా తీసుకుంటారని, దీనిపై డీసెంట్ నోటీసు ఇస్తానని తెలిపారు.

రూ.400తో నల్లా కనెక్షన్ల క్రమబద్ధీకరణ: మేయర్

విలీన గ్రామాల్లో రూ.400తో నల్లా కనెక్షన్లు క్రమబద్ధీకరిస్తామని మేయర్ కొలగాని శ్రీనివాస్ అన్నారు. నగరంలో రెండో నల్లా కనెక్షన్ ఇవ్వాలని ఆదేశించినట్లు చెప్పారు. రూ.1.30 కోట్లతో ప్రభుత్వ భవనాల్లో కొత్తగా ఇంకుడుగుంతలు నిర్మిస్తామన్నారు. రూ.కోటితో వినాయకచవితికి ఏర్పాట్లు చేస్తామని, మండపాలకు ఉచిత విద్యుత్తు సరఫరాకు తీర్మానం చేశామన్నారు. రెండు అంతిమయాత్ర రథాలు, రెండు పార్కింగ్ మిషన్లు, లాడర్ కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. రూ.70 కోట్లతో స్మార్ట్‌సిటీలో డీపీఆర్ తయారు చేయనున్నామని చెప్పారు. ఎంహెచ్‌వోపై ఫిర్యాదుల నేపథ్యంలో విచారణ జరిపించి సరెండర్ చేస్తున్నామన్నారు.

(c) eenadu

ఇంటి బెంగ వీడేలా.. ఉన్నతంగా ఎదిగేలా

✪ విద్యార్థుల్లో మానసిక స్థైర్యం నింపాలి

న్యూస్‌టుడే, గోదావరిఖని

● వసతి గృహంలో ఉండటం ఇష్టంలేక మానకొండూర్ మండలానికి చెందిన ఇంటర్ విద్యార్థిని ఇటీవల ఆత్మహత్యకు పాల్పడింది. హైదరాబాద్‌లోని వసతి గృహంలో ఉండటం ఇష్టం లేకపోవడంతో కరీంనగర్‌లో చేర్పించినా తాను ఉండలేకపోతున్నానని బలవన్మరణానికి పాల్పడింది.

పోటీ ప్రపంచంలో తమ పిల్లలు ముందుండాలని తల్లిదండ్రులు హాస్టళ్లలో ఉంచడం.. ఇతర ప్రాంతాల్లో చదివించడం సాధారణమైంది. అయితే చాలామంది విద్యార్థులు కొద్ది రోజులకే అలవాటు పడుతుండగా కొంతమంది మాత్రం ఆ పరిస్థితులకు సర్దుకోలేక ఇంటికి వచ్చేస్తామనడం.. అప్పటికీ వినకపోతే అఘాయిత్యాలకు పాల్పడుతున్నారు. ఉమ్మడి జిల్లాలో గతంలో ఇంటి బెంగతో ఇలాంటి ఘటనలకు పాల్పడ్డ ఉదంతాలున్నాయి. ఇటీవల కాలంలో కామారెడ్డి జిల్లా మోపాల్ మండలంలో ఓ విద్యార్థిని నీటి కుంటలో దూకి ఆత్మహత్యకు పాల్పడగా, నల్గొండ జిల్లాలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థినులు క్రిమిసంహారక మందు తాగారు. అపస్మారక స్థితిలో ఉన్న వారికి వెంటనే చికిత్స అందించడంతో ప్రాణాపాయం తప్పింది.

ఉమ్మడి జిల్లాలో..

కేజీబీవీ, వివిధ ప్రభుత్వ గురుకులాలు : 83

ఇంటర్ ప్రైవేట్ కళాశాలల వసతి గృహాలు : 43

ఏటా లక్ష మందికి పైగా

ఉమ్మడి జిల్లాలో ప్రతి సంవత్సరం లక్ష మందికి పైగా విద్యార్థులు స్థానికంగా, హైదరాబాద్ తదితర ప్రాంతాలకు వెళ్లి హాస్టళ్లలో ఉండి ఇంటర్ చదువుతున్నారు. మరోవైపు ప్రభుత్వ బీసీ, మైనార్టీ, కేజీబీవీ గురుకులాల్లో ఆరో తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు 1,22,763 మంది విద్యార్థులు చదువుకొంటున్నారు. పాఠశాల స్థాయి నుంచి వసతి గృహంలో ఉండి చదువుకున్న విద్యార్థుల్లో ఇబ్బంది కనిపించడం లేదు. పదో తరగతి వరకు ఇంటి వద్ద ఉండి చదువుకుని ఇంటర్మీడియట్‌కు వచ్చే సరికి వసతి గృహాలకు వెళ్తున్న విద్యార్థులు ఎక్కువ శాతం ఇబ్బంది పడుతున్నారు. ఇంటి బెంగతో వారు ఉండలేకపోతున్నారు.

సమస్య చెప్పుకొనే స్వేచ్ఛ ఉండాలి

పిల్లలు తమ సమస్య చెప్పుకొనే స్వేచ్ఛను తల్లిదండ్రులు కల్పించాలి. వారు చెప్పే మాటలకు చిరాకు పడకుండా సానుకూలంగా స్పందించాలి. సమస్యను ఏ విధంగా అధిగమించాలో సూచించాలి. ఏదైనా సమస్యను సులువుగా తీసుకునే మానసిక స్థైర్యం కల్పించాలి. ధైర్యం కోసం ఆసక్తి ఉన్న అంశాలపై దృష్టి సారించాలని చెప్పాలి. అప్పుడే అక్కడున్న భిన్న పరిస్థితులను అధిగమించే మనోధైర్యం వస్తుంది. చదువు మన లక్ష్యమన్న విషయాన్ని గుర్తు చేయాలి. వారికి అర్థమయ్యే విధంగా అవగాహన కల్పిస్తే తీవ్ర నిర్ణయాలు తీసుకోవాలన్న ఆలోచనకు అడ్డుకట్ట పడుతుంది. **- డా.రవివర్మ, మానసిక వైద్య నిపుణులు, గోదావరిఖని**

తల్లిదండ్రులూ.. ఇవి పాటిస్తున్నారా!

- విద్యార్థులకు ముందునుంచే హాస్టళ్లలో చేరుస్తామని అవగాహన కలిగిస్తుండాలి.
- ఉన్నత చదువుల కోసం దూరం వెళ్లాల్సి రావడం అవసరమని వివరిస్తుండాలి.
- పిల్లలు అన్ని రకాల ఆహారం తీసుకునేలా ముందునుంచే ప్రోత్సహించాలి.
- చిన్నప్పటి నుంచే నలుగురిలో కలిసిపోయే తత్వం అలవాటు చేయాలి.
- సొంతంగా పనులు చేసుకోవడం చిన్న వయసులోనే నేర్పించాలి.
- వసతి గృహంలో చేర్పించే ముందు అక్కడి పరిస్థితులు, వసతులను పరిశీలించాలి
- హాస్టల్.. ఇంటి వాతావరణానికి భిన్నంగా ఉంటుందని.. ఉన్నతంగా ఎదిగే క్రమంలో ఇలాంటి పరిస్థితులను తట్టుకోవడం అవసరమని చెబుతుండాలి.

'ఈ శ్రావణ మాసంలో మీ ఈనాడు పెళ్లిపందిరితో... సంతోషకరమైన పెళ్లిళ్లకు శ్రీకారం!'

నేడు అన్ని కులాల ప్రభుత్వ ఉద్యోగుల అవివాహితులకు ఈనాడు పెళ్లిపందిరి.నెట్ ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

కరీంనగర్, న్యూస్‌టుడే : తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు' పెళ్లిపందిరి.నెట్ నేడు అన్ని కులాల ప్రభుత్వ ఉద్యోగుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తోంది. వివాహం కోసం ఎదురు చూస్తున్న వధూవరులతోపాటు సంబంధిత కుటుంబీకులు నేడు అనగా ఆదివారం (30 ఆగస్టు 2026) ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు. ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ మరియు యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు దిగువన పేర్కొన్న వాట్సప్ ఫోన్ నంబర్లకు పంపవచ్చు. మరిన్ని వివరాలకు 83744 45190, 91543 40820 ఫోన్ నంబర్లలో సంప్రదించవచ్చు.

నోట్: ఈ శ్రావణంలో ప్రతి ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ నమోదుతో

- ఒక నెల ప్రొఫైల్ హైలైటర్(మీ ప్రొఫైల్‌ను ఎక్కువ మంది చూసుకునే అవకాశం)
- అపరిమిత ఎక్స్‌ప్రెస్ ఇంట్రెస్టులు (మీకు నచ్చిన సంబంధాలకు ఆసక్తి తెలియజేసే అవకాశం)

ఆసుపత్రిలో మూడు రోజుల పసికందు మృతి

వైద్యుల నిర్లక్ష్యమే కారణమని కుటుంబ సభ్యుల ఆరోపణ

వైద్యుడిని నిలదీస్తున్న బంధువులు

సిరిసిల్ల గ్రామీణం, న్యూస్‌టుడే : శిశువు పుట్టిన ఆనందం మూడు రోజులు కూడా నిలువలేదు.. తల్లిదండ్రుల కళ్లల్లో వెలుగులు నింపాల్సిన పసికందు మృత్యు ఒడికి చేరడం తీవ్ర విషాదం నింపింది. స్థానికుల వివరాల ప్రకారం.. ఇల్లంతకుంట మండల గొల్లపల్లి గ్రామానికి చెందిన దాసరి హరీష్-హర్షిణి భార్యాభర్తలు.. హర్షిణికి పురిటి నొప్పులు రావడంతో గురువారం సిరిసిల్ల ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి అంబులెన్స్‌లో తీసుకొచ్చారు. పరీక్షించిన వైద్యులు ఉమ్మనీరు తక్కువగా ఉందని చెప్పడంతో అదే రోజు శస్త్రచికిత్స చేయగా ఆడబిడ్డ జన్మించింది. శుక్రవారం అర్ధరాత్రి నుంచి పాప ఏడుస్తుండగా శనివారం తెల్లవారుజామున 4 గంటల సమయంలో పాలు పట్టించారు. కాసేపటి తర్వాత పాప నిద్రపోయింది. ఉదయం 8 గంటల సమయంలో ఎలాంటి కదలికలు లేకపోవడంతో బంధువు దగ్గరికి వెళ్లి పరిశీలించారు. స్పందన లేకపోవడంతో వైద్యులకు సమాచారం అందించారు. వారు వచ్చి పరిశీలించి పాప మృతి చెందినట్లు తెలిపారు. పాప ఆరోగ్యంగా ఉన్నప్పటికీ, రాత్రి సమయంలో వైద్య సిబ్బంది పట్టించుకోకపోవడంతోనే మృతి చెందిందని వైద్యులతో బాధితులు వాగ్వాదానికి దిగారు. ఇదే విషయంపై ఠాణాలో ఫిర్యాదు చేయనున్నట్లు బాధితులు తెలిపారు. ఈ ఘటనపై ఆర్ఎంవో సుమన్‌మోహన్ రావును వివరణ కోరగా.. పాపకు పాలు పట్టించిన అనంతరం వెంటనే పడుకోబెట్టడంతో ఊపిరాడక మృతిచెంది ఉండొచ్చని భావిస్తున్నట్లు తెలిపారు. పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

ఏం చేయమంటారు..?

ఆసుపత్రిలో వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే పాప మృతి చెందిందని బంధువులు సూపరింటెండెంట్ ఛాంబర్‌లో వైద్యులను నిలదీశారు. ఈ క్రమంలో వాగ్వాదం చోటుచేసుకుంది. 'ఇప్పుడు ఏం చేయమంటారు.. మీరే చెప్పండంటూ' ఓ వైద్యుడు నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడంతో బాధిత బంధువులు మరింత ఆగ్రహానికి గురయ్యారు.. మా పాపను మాకు తెచ్చి ఇవ్వండని నిలదీశారు. వైద్యుడి తీరుపై అసహనం వ్యక్తం చేశారు.

ఇంటి షట్టర్ తాళం పగులగొట్టి నగలు, నగదు చోరీ

గంగాధర, న్యూస్‌టుడే: ఇంటి షట్టర్ తాళం పగులగొట్టి ఆభరణాలు, నగదు చోరీ చేసిన ఘటన గంగాధరలో శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. బాధితుల కథనం ప్రకారం గంగాధర మండలకేంద్రానికి వెళ్లే ప్రధాన రహదారిపై అద్దె ఇంట్లో లక్ష్మీదేవిపల్లికి చెందిన స్వర్ణకారుడు కనపర్తి మల్లికార్జున్ కుటుంబం ఉంటోంది. బంగారు ఆభరణాల తయారీతో ఉపాధి పొందుతున్నారు. శుక్రవారం రాఖీ కట్టేందుకు కుటుంబమంతా కోరుట్లలోని సోదరుడి ఇంటికి వెళ్లారు. శనివారం వచ్చి చూసేసరికి ఇంటి షట్టర్ తాళం పగులగొట్టి ఉండటంతో పోలీసులకు సమాచారం ఇచ్చారు. రెండు తులాల రెండు బంగారు గొలుసులు, ఆరు గ్రాముల బంగారు మాటీలు, 15 తులాల రెండు వెండి పట్టీలు, రూ.50 వేల నగదు దోచుకెళ్లినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. వీటి విలువ రూ.5.12 లక్షలు ఉంటుందని బాధితులు ఆందోళన వ్యక్తం చేశారు. తాళం పగులగొట్టేందుకు ఉపయోగించిన ఇనుప రాడ్డు, దుండగుడు వేసుకున్న పాదరక్షలు అక్కడే వదిలేసి వెళ్లాడు. ఎస్సై వంశీకృష్ణ, క్లూస్ టీం వేలి ముద్రలు సేకరించారు. సమీపంలోని సీసీ కెమెరాలు పరిశీలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

ఉన్నత విద్య కల ఓపెన్ వర్సిటీతో సాకారం

☛ సెప్టెంబరు 9 వరకు డిగ్రీ, పీజీ ప్రవేశాలకు గడువు



ఫోన్-ఇన్

☛ కరీంనగర్ స్టడీ సెంటర్ సమన్వయకర్త సత్యప్రకాశ్

కరీంనగర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: చదువు మధ్యలో ఆపేసిన వారికి, కుటుంబ పరిస్థితులతో రెగ్యులర్ డిగ్రీ, పీజీ చేయలేని వారికి డా.బి.ఆర్.అంబేడ్కర్ ఓపెన్ వర్సిటీ కోర్సులు ఓ వరమని కరీంనగర్ స్టడీ సెంటర్ సమన్వయకర్త సత్యప్రకాశ్ పేర్కొన్నారు. ఓపెన్ డిగ్రీ, పీజీ కోర్సులకు సంబంధించి శనివారం 'ఈనాడు' ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఫోన్-ఇన్' కార్యక్రమానికి పాఠకుల నుంచి విశేష స్పందన వచ్చింది. ఉమ్మడి జిల్లాలోని వివిధ ప్రాంతాల పాఠకుల సందేహాలను సత్యప్రకాశ్ నివృత్తి చేశారు.

? మా అబ్బాయి ఓపెన్ డిగ్రీ చేయాలనుకుంటున్నాడు. ఏయే ధ్రువపత్రాలు అవసరం. ఎప్పటిలోగా ప్రవేశం పొందవచ్చు? **-రమేశ్, చిన్నబొంకూర్, సుల్తానాబాద్ మం.**

✔ ఇంటర్, పాలిటెక్నిక్, ఓపెన్ స్కూల్ ఉత్తీర్ణత మెమో, ఆధార్ కార్డు అవసరం. ప్రవేశానికి సెప్టెంబరు 9 వరకు గడువుంది.

? ఎన్‌జీవో సర్టిఫికెట్ కోర్సు చేయాలనుకుంటున్నా. ఏమేం అవసరం? **-కె.శేఖర్, కమ్మర్‌ఖాన్‌పేట, ధర్మారం మం.**

✔ ఎస్సెస్సీ చదివి ఉండాలి. ప్రైవేటు ఆర్గనైజేషన్‌లో రెండేళ్ల పాటు పని చేసి ఉంటే సరిపోతుంది.

? ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ద్వారా డిగ్రీ చేసిన వారు అంబేడ్కర్ వర్సిటీలో పీజీ చేయొచ్చా? **-లక్ష్మీనారాయణ, కోరుట్ల**

✔ నిశ్చింతగా చేయొచ్చు.

? 2019లో ఓపెన్ వర్సిటీలో అడ్మిషన్ తీసుకున్నా. మూడు సబ్జెక్టులు బ్యాక్‌లాగ్ అయ్యాయి. ఇప్పుడు క్లియర్ చేసుకోవచ్చా? **-అర్జున్, కరీంనగర్**

✔ మీరు ప్రవేశం పొంది ఆరు సంవత్సరాలైంది కాబట్టి హైదరాబాద్‌లోని విశ్వవిద్యాలయం నుంచి అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది.

? మా అమ్మాయి ఇంటర్ పాసయింది. ఓపెన్ డిగ్రీలో అడ్మిషన్ తీసుకోవచ్చా? ఎప్పటిలోగా ప్రవేశం పొందాలి? **-నరసింహస్వామి, కరీంనగర్**

✔ సెప్టెంబరు 9 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేయాలి. స్టడీ సెంటర్‌కు వెళ్లి సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేయించుకొని ఆన్‌లైన్‌లో ఫీజు చెల్లించాల్సి ఉంటుంది.

? దూరవిద్యలో పీజీ అడ్మిషన్ తీసుకున్నాను. బుక్స్ ఇంగ్లిష్ మీడియంలో వచ్చాయి. ఏం చేయమంటారు? **-జి.మంజుల, కరీంనగర్**

✔ మీరు ఇంగ్లిష్ మీడియం అయినప్పటికీ తెలుగులో రాసుకునే అవకాశం ఉంది. సంబంధిత నోట్స్ తెలుగులో దొరుకుతాయి.

? ఎస్సెస్సీ తర్వాత ఎలిజిబిలిటి టెస్ట్ రాశాను. 2002లో డిగ్రీ కంప్లీట్ అయింది. ప్రస్తుతం పీజీ చేయొచ్చా? **-మురళీమనోహర్, కరీంనగర్**

✔ చేసుకోవచ్చు. టీసీ అవసరం లేదు. సెప్టెంబరు 9 వరకు గడువు ఉంది.

? 1998లో ఓపెన్ డిగ్రీ రాశాను. సబ్జెక్టులు ఉండిపోయాయి. ఇప్పుడు ఫీజు కట్టొచ్చా? **-దాసరి జగదీశ్వర్, మేడిపల్లి, జగిత్యాల జిల్లా**

✔ హైదరాబాద్ ఓపెన్ వర్సిటీ ప్రధాన కార్యాలయం నుంచి అనుమతి తీసుకొని రాయొచ్చు.

? రెగ్యులర్ డిగ్రీలో 1975లో ఒక సబ్జెక్టు ఫెయిల్ అయ్యాను. ఇప్పుడు రాసుకోవచ్చా? **-భాస్కర్, కరీంనగర్**

✔ మీరు కొత్తగా ప్రవేశం పొందాలి. సెమిస్టర్ పరీక్షలు రాయాల్సి ఉంటుంది.

భూసేకరణ.. చివరి దశ

- వడివడిగా సూరమ్మ జలాశయ పనులు
- పరిహారానికి రూ.35.50 కోట్లు విడుదల
- కాలువల నిర్మాణానికి 518.01 ఎకరాల భూసేకరణ

నిర్మాణం పూర్తయిన సూరమ్మ ప్రాజెక్టు మత్తడి

న్యూస్‌టుడే, కోరుట్ల

ఎల్లంపల్లి ఎత్తిపోతల పథకం ప్యాకేజీలో భాగంగా జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం కలికోట వద్ద చేపట్టిన సూరమ్మ జలాశయం పనులు చివరి దశకు చేరుకున్నాయి. ఇప్పటికే ఎడమ కాలువ నిర్మాణానికి భూసేకరణ పూర్తయింది. కుడి కాలువకు సంబంధించి మరో 126.27 ఎకరాల భూమి సేకరించాల్సి ఉంది. ఇందుకోసం ప్రభుత్వం ఇటీవల రూ.35.50 కోట్లను విడుదల చేసిందని విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు. ఈ నిధులు జిల్లా కలెక్టర్ ఖాతాలో జమయ్యాయి. కథలాపూర్, మేడిపల్లి, బీమారం మండలాల్లో మొత్తం 43,100 ఎకరాలకు సాగు నీరందించేందుకు ప్రభుత్వం 0.45 టీఎంసీల సామర్థ్యంలో సూరమ్మ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టింది. సుమారు రూ.173.26 కోట్ల అంచనాలతో చేపట్టిన ప్రాజెక్టు కట్ట, మత్తడి నిర్మాణం పూర్తయింది. ఎడమ కాలువ తూము నిర్మాణం పూర్తి కాగా, కుడి కాలువ తూము నిర్మాణం చివరి దశకు చేరుకుంది.

3 మండలాలు.. 13 గ్రామాలు

☛ జలాశయం ప్రాజెక్టు కుడి, ఎడమ కాలువలను మొత్తం 19.40 కిలోమీటర్లు నిర్మించాల్సి ఉంది. మూడు మండలాల్లోని 13 గ్రామాల్లో మొత్తం 518.01 ఎకరాల భూమిని సేకరించారు.

☛ భూసేకరణకు మొదట్లో రూ.10 కోట్లు, తర్వాత రూ.35.50 కోట్లు నిధులను విడుదల చేయడంతో ఇప్పటికే ఎడమ, కుడి కాలువల కోసం 11 గ్రామాల్లో మొత్తం 391.15 ఎకరాల భూమిని సేకరించి రైతులకు రూ.45.50 కోట్ల పరిహారం చెల్లించారు.

☛ ఇంకా కుడి కాలువ కింద మేడిపల్లి మండలం గోవిందారంలో 104.09 ఎకరాలు, బీమారంలో 22.18 ఎకరాలను సేకరించాల్సి ఉండగా.. ప్రభుత్వం రూ.35.50 కోట్లను విడుదల చేసింది. రెండు గ్రామాల్లోని భూసేకరణ ప్రక్రియను పూర్తి చేసేందుకు రెవెన్యూ అధికారులు చర్యలు చేపట్టారు.

☛ మిగిలిన నిధులతో సూరమ్మ ప్రాజెక్టు కట్ట వెడల్పుకు 6 ఎకరాలు, అంబారిపేటలో 5 ఎకరాల భూమిని సేకరించి రైతులకు పరిహారం అందించనున్నారు.

సెప్టెంబరులో శత శాతం పూర్తి

కుడి కాలువ కింద మిగిలిపోయిన గోవిందారం, బీమారంలో భూసేకరణకు ఇటీవల రూ.35.50 కోట్లను ప్రభుత్వం విడుదల చేసింది. 10 రోజుల్లోగా రైతులకు పరిహారం చెల్లిస్తాం. సెప్టెంబరులో ఎడమ, కుడి కాలువ భూసేకరణ శత శాతం పూర్తి కానుండటంతో గుత్తేదారు కాలువ నిర్మాణం పనులను చేపట్టవచ్చు. **- జీవాకర్‌రెడ్డి, ఆర్డీవో**

ఉరేసుకుని యువకుడి ఆత్మహత్య

రంజిత్‌కుమార్

మానకొండూర్, న్యూస్‌టుడే: మద్యానికి బానిసైన ఓ యువకుడు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన లక్ష్మీపూర్‌లో శనివారం చోటుచేసుకుంది. సీఐ శ్రీలత కథనం మేరకు యల్లే లక్ష్మి, నర్సయ్య దంపతుల కుమారుడు రంజిత్‌కుమార్(28) గ్రామంలోనే టెంటు దుకాణంలో పని చేస్తున్నారు. రంజిత్ కొద్ది రోజులుగా తాగుడుకు బానిసయ్యారు. శుక్రవారం రాత్రి అతిగా మద్యం తాగిన తర్వాత శనివారం తెల్లవారు జామున ఇంట్లో ఉరేసుకొని మృతి చెందారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

చికిత్స పొందుతూ రైతు మృతి

శ్రీహరిరావు

కరీంనగర్ నేరవార్తలు, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో గాయపడిన రైతు చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన శనివారం చోటుచేసుకుంది. కరీంనగర్ రూరల్ ఇన్‌స్పెక్టర్ నిరంజన్‌రెడ్డి కథనం ప్రకారం చొప్పదండి మండలం చిట్యాలపల్లికి చెందిన రైతు శ్రీహరిరావు(68) ఈ నెల 21న అదే గ్రామానికి చెందిన నడిపల్లి మధుసూదన్‌రావుతో కలిసి కారులో తీగలగుట్టపల్లి నుంచి ఆరెపల్లి మార్గంలో వెళ్తున్నారు. మధుసూదన్‌రావు కారు నడుపుతుండగా ట్రాక్టరును తప్పించబోయి చెట్టును ఢీకొట్టారు. తీవ్రంగా గాయపడిన శ్రీహరిరావును ఓ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శనివారం మృతి చెందారు. మృతుడి కుమారుడు లక్ష్మీనరసింహారావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

రాఖీ కట్టించుకొని వెళ్తుండగా ప్రమాదం.. ఒకరి మృత్యువాత

జగిత్యాల గ్రామీణం, న్యూస్‌టుడే: జగిత్యాల గ్రామీణ మండలం తక్కళ్లపల్లి వద్ద శుక్రవారం రాత్రి రెండు ద్విచక్రవాహనాలు ఢీకొన్న ఘటనలో ఒకరు చికిత్స పొందుతూ మృతి చెందినట్లు రూరల్ ఎస్సై ఉమాసాగర్ తెలిపారు. ఎస్సై కథనం మేరకు.. ధర్మపురి మండలం బూరుగుపల్లికి చెందిన కొదురుపాక అశోక్ (40) రాఖీ సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి జగిత్యాలకు సమీపంలోని ఓ గ్రామానికి వచ్చారు. రాఖీ కట్టించుకొని తిరిగి ఇంటికి వెళుతుండగా తక్కళ్లపల్లి వద్ద ఎదురుగా వస్తున్న మరో ద్విచక్రవాహనం ఢీకొట్టింది. తీవ్రంగా గాయపడిన అశోక్‌ను మెరుగైన చికిత్సకు కరీంనగర్ తరలించారు. శనివారం తెల్లవారుజామున చికిత్స పొందుతూ మృతి చెందారు. మృతురాలి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

WANTED DEALERS/AGENTS

Wanted Pharma Distributor for Niktech Health Care who GMP Certify around 1000 Product Best Price. Ph: 8142567236.

BUSINESS OFFER

ప్రీ లాంచింగ్ ప్రొడక్ట్ బేసిడ్ ఇన్వెస్ట్‌మెంట్, బైనారి బిజినెస్ కాన్సెప్ట్ స్త్రీ/పు. నిరుద్యోగులు, MLM, మార్కెటింగ్ లీడర్స్ లక్షల్లో వీక్లీటీమ్ సంపాదన. ✆ 7013203996.

FINANCIAL SERVICES

లేక్‌ల్యాండ్ కంపెనీ - అన్నిలోన్లు ప్రాపర్టీ, LAP, బిజినెస్, వ్యవసాయ, టేకోవర్ పర్సనల్, గ్రూప్ లోన్లు @ 7% వడ్డీ. ఏజెంట్లు కావలెను. మంచి కమీషన్. 8961920779

Book Your 5 Lines Classified Advertisement for B & W Rs.490/- Only Colour Rs. 575/- Only GST 5% Applicable in Classifieds on any day For further details Contact: 80087 09949 80087 09950 80087 09954

PERSONAL CLASSIFIEDS

LOST

కంది శ్రీనివాస్, S/o. కంది తిరుమలయ్య, ఇంటి నెం. 1-0, గ్రా॥ నర్సింహులపల్లి, మం॥ గంగాధర, ఇంటి నుండి గంగాధరకు బైక్‌పై వెళ్తుంటే మార్గ మధ్యలో నా పాస్‌పోర్టు S0712593 గలది పడిపోయినది. దొరికినవారు. సంప్ర: 98499 11728

పత్రి వెంకటేష్, S/o. వెంటయ్య, ఇ.నెం. 19-36, రామకృష్ణాపూర్ కాలనీ, మం. రుద్రంగి, జి: రాజన్న సిరిసిల్ల. నా పాస్‌పోర్ట్ నెం. N9457119 తేది: 12-8-25 న మా ఇంటి నుండి జిరాక్స్‌కు బైక్‌పై వెళ్తుండగా జారి పడిపోయినది. 89774 72295

REAL ESTATE

FLAT FOR SALE

KNR కార్పోరేషన్ పరిధి జగిత్యాల 100' హైవేకు ప్రభుత్వ మెడికల్ కాలేజ్ ప్రక్కన కొత్తగా నిర్మించిన గేటెడ్ కమ్యూనిటీలో అక్యుపేషన్‌కు రెడీగా ఉన్న ప్రీమియం 2, 3 BHK ఫ్లాట్స్ అమ్మబడును. 77022 31414, 98494 50745

కరీంనగర్ రెవెన్యూ కాలనీలోని సిరి నివాస్ అపార్ట్‌మెంట్‌లో (1st Floor-3) (4th Floor-3) ఫ్లాట్లు అమ్మబడును. సంప్ర: 80081 23050, 810652727.

HOUSE FOR SALE

Duplex Building For Sale. 4 BHK 4050 Sq.ft., East Face 30' CC Road, 2 Cars Parking, Vidyanagar, Karimnagar. Cell: 81065 02727.

KNR మంకమ్మతోట మేన్ రోడ్ నుండి 150 మీటర్ల దూరంలో 2.9 గుంటల స్థలంలో గ్రౌండ్+ఫస్ట్‌ఫ్లోర్ నిర్మించిన విశాలమైన ఇల్లు అమ్మబడును. 80742 00704.

KNR విద్యారణ్యపురి, రోడ్ నెం. 1లో ఆర్యన్ హాస్పిటల్ వెనక 484 చ.గ. G+3 భవనం 15 వేల Sft. హాస్పిటల్, స్కూల్ మొ. వాటికి అమ్మబడును. సంప్ర: ఆర్యన్ హాస్పిటల్.

కరీంనగర్ హౌసింగ్ బోర్డు కాలనీయందు ఇల్లు అమ్మబడును. తూర్పు ముఖము, 200 గజాలు (30X60) MIG-I, Or. No.273, ధర 95 లక్షలు. 98492 33315

గ్రీన్ హోమ్స్ గేటెడ్ కమ్యూనిటీ, డో.నెం. 117/A, తీగలగుట్టపల్లి, KNR. 180 చ.గ. వెస్ట్‌ఫేస్ 2BHK కబోర్డ్స్‌తో. వర్షులకు అవకాశం. 8008823103, 8008011844

పెద్దపల్లి పాత కోర్టు, బైపాస్ రోడ్‌కు దగ్గరలో 120 గజాలలో స్లాబ్ మరియు గోడల వరకు పూర్తయిన ఒక ఇల్లు, మొత్తం పూర్తయిన ఒక ఇల్లు (అన్నదమ్ములది) అమ్మబడును. Cont. 90000 64766, 98499 49540.

KNR డా॥ స్ట్రీట్ ప్రైమ్ లొకేషన్ రాజరాజేశ్వర హాస్పిటల్ ప్రక్క రోడ్ RCC బిల్డింగ్ 2 పోర్షన్స్ 1.5 గుం. ఫార్మా డిస్ట్రిబ్యూటర్స్, హాస్పిటల్స్‌కు అనుకూలం. 9440929362

LAND FOR SALE

Tamilnadu Arunachala (Tiruvannamalai) 5.87 Acres Sale. Suitable for Ashrams, Institution, Farm Houses. ✆ 9840651404.

Land for Sale 7 Guntas near Singareni Guest House. Beside Rajeev Rahadari Highway Godavarikhani. Cont: 7989353206.

16 Guntas Land Karimnagar Hyd. Highway Road. R.K.Colony with House and Borewell. Contact: 98480 43704, 77806 46886.

KNR సప్తగిరికాలనీ టెలిఫోన్ క్వార్టర్స్ 80 ఫీట్ల మెయిన్ రోడ్ 24 గు. స్థలంలో 22500 Sft G+2 స్కూల్ బిల్డింగ్‌తో సహ అమ్మబడును. 99123 83838

MANGO FARM for sale 12.5 Acres, RTC Bus Route Road, Near SIDDIPET- MUSTABAD "T" JUNCTION, WITH 3 BORE WELLS. TOTAL FENCING PH:9391515600

PLOT FOR SALE

కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని తీగలగుట్టపల్లి లొకాలిటీలో గల పల్లంపహాడ్‌లో 52'x72' సైజు గల 420 చ.గ.ల పడమర ఫేసింగ్ ప్లాటు అమ్మబడును. సెల్: 98485 59279.

KNR-HYD. రోడ్ అంగారిక టౌన్‌షిప్‌లో 36X50 తూర్పు 200 & రామకృష్ణ కాలనీలో 222 గజాలు అమ్మబడును. Cell: 99594 31569.

KNR చింతకుంట బస్‌స్టేజి Opp:లో 100 Fts రోడ్‌కు 2వ ప్లాట్ బేస్‌మెంట్ కట్టిన 3 గు. (72.6x45=363 గజాలు) ప్లాట్ అమ్మబడును. 9441557889.

నుస్తులాపూర్ హైవే, పెట్రోల్ బంక్ వెనుక, 15 గుంటలు ఏక మొత్తంగా/ 2 గుంటల చొప్పున అమ్మబడును. సెల్: 98490 59476 (నో బ్రోకర్స్).

DTCP & RERA Hyd కి సమీపంలో సదాశివపేట ఆరూరు నందు 300 ఎకరాల్లో మెగా వెంచర్‌లో గజం 8999/- మాత్రమే. 9959616622.

షామీర్‌పేట Bharat Bioటెక్ GenomeVally ప్రక్కన స్విమ్మింగ్‌పూల్, క్లబ్‌హౌస్ &గేటెడ్ కమ్యూనిటీ ప్లాట్లు అమ్మకానికి గజం 6999/- ✆ 9885030364

KNR కార్పొరేషన్‌లో పెద్దపల్లి బైపాస్ రోడ్ హౌసింగ్ బోర్డుకు సమీపంలో డీటీసీపీ లేఔట్‌లో తూర్పు ఫేస్ 33 ఫీ.రోడ్‌కు 559 గ.ప్లాట్ అమ్మబడును. 9490993387

ఈనాడు దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు Cell: 80087 09949 ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి Cell: 80085 14779

చల్మెడ కాలేజీకు 500మీ. దూరంలో 5, 10, 20 గుం. 1-5 ఎ. & కిసాన్‌నగర్ రో.నెం. 19లో 4 గుం., గాయత్రీనగర్ బీజేపీ ఆఫీస్ వెనుక 2,4 గుం., అలుగునూర్ రోడ్‌కు 2 వది 1 ఎ. LMDలో రోడ్‌కు 2వ బిట్ 15 గు. 8977461416

SHOP FOR SALE

కోరుట్ల టౌన్‌లో మంచి రన్నింగ్‌లో ఉన్న సాన్విశ్రీ కిడ్స్‌వేర్ & లేడీస్‌వేర్ షాప్ అమ్మబడును. న్యూ బస్టాండ్ ఎదురు వీధి, కోరుట్ల. సెల్: 70320 87447.

LEASE/ SALE

అల్గునూర్-వరంగల్ మేన్ రోడ్‌కి S Facing 200 Ft.x200Ft కమర్షియల్ ప్లాట్ లీజ్‌కు కలదు & 2 ఎ.+ ల్యాండ్ అమ్మకానికి కలదు. 94409 29362

TO LET

కరీంనగర్ టౌన్, Chandrapuri Colony, opp: రంగినేని గార్డెన్ ఇండిపెండెంట్ హౌజ్ కిరాయికి ఇవ్వబడును. 7754845929, 9440719676

COMMERCIAL

To-Let 6700 sft. G+3 Building Mukarampura, KNR, behind Circus Ground for Commercial use. Lift avail. 9440406215, 9502588070

Vibha Grand, Ground Floor, Opp.Raja Mess (Bypass, KNR) 6000S.Ft. Pt Slab @ without Pillar, Parking& Cellar lease/rent. 9866306726

JOBS

Wanted: Sales Boys & Sales Girls & Driver For Kiranam Shop. Contact 99855 14104, 98855 43720.

హైదరాబాద్ సిటీలో బ్రాహ్మణ కుటుంబానికి వంట చేయడానికి బ్రాహ్మణ స్త్రీలు కావలెను. జీ॥ 25K-30K, భోజనము + వసతి కల్పించబడును. వెంటనే ✆ 9866252220

కరీంనగర్ లో గల రాంనగర్‌లో ప్రముఖ ఫార్మసీలో పనిచేయుటకు రిటైల్ అనుభవం గల వర్కర్లు మరియు కంప్యూటర్ ఆపరేటర్స్ కావలెను. Cont: 73866 62055, 80084 32755.

Civil రిలేటెడ్, ప్రముఖ కంపనీకి మార్కెటింగ్ బాయ్స్ కావలెను. 2 వీలర్ Must. Q: డిగ్రీ/ MBA/ B.Tech., Age: 23-33 yrs. 80192 66465. KNR.

జగిత్యాల టౌన్‌లోని వెన్నెల Honda షోరూంలో పని చేయుటకు సూపర్‌వైజర్, సర్వీస్ అడ్వయిజర్ కావలెను. సంప్రదించండి. సెల్: 86840 34941.

ప్రముఖ సోలార్ కంపెనీలో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. నెలకు 20 వేలు + ఇన్సెంటివ్స్. మీ మండలాలలో పట్టణాలలో ఉండి పనిచేయాలి. Ph: 7075019021

KNR భగత్‌నగర్ స్కూల్‌లో పనిచేయుటకు సైన్స్ టీచర్ (E/M, లేడీ), వాచ్‌మెన్ (మగ), ఆయా (ఆడ) కావలెను. M: 92931 78120. రూమ్ సౌకర్యం కలదు.

శ్రీ సాయి జిరాక్స్, Opp. కలెక్టరేట్, KNR లో DTP & Online వర్క్ చేయుటకు ఫుల్‌టైం వర్కర్ కావలెను. సంప్రదించండి. సెల్: 98666 48448.

కరీంనగర్‌లోని ప్రముఖ హాస్పిటల్‌లో పని చేయుటకు అనుభవంగల డ్యూటీ డాక్టర్స్ GNM/ B.Sc. Nursing Sisters & వార్డ్‌బాయ్స్ కావలెను. 9849189596

గంగాధరలో గల మా పెట్రోల్ పంపులో పని చేయుటకు అనుభవం గల (స్త్రీ/పు) మేనేజర్ కావలెను. లోకల్ వారు సంప్ర. సెల్: 94400 03052.

కుమార్ షర్ట్స్: మా షాపులో వర్క్‌చేయుటకు ఉత్సాహవంతులైన యువతి, యువకులు కావలెను. కుమార్ షర్ట్స్, టవర్ సర్కిల్, KNR. 99499 85888, 88018 01401.

KNR, పద్మనగర్‌లోని సత్య లాడ్జ్ ప్రక్కన గల ADMS బైక్ షోరూంలో పని చేయుటకు రిసెప్షనిస్ట్ కావలెను. సెల్: 97031 39191, 99493 26159.

పెద్దపల్లి రెడ్డి కుటుంబంలో ఇంటి పని, వంట పని కొరకు 40 సం. వయస్సుపై గల ఎటువంటి బాదరబంది లేని స్త్రీ కావలెను. సెల్: 99899 08889.

KNR, సరస్వతీనగర్ రోడ్ నెం. 3, అపోలో రీచ్ హాస్పిటల్ వెనుక, పుష్పాంజలి-2 అపార్ట్మెంట్‌లో పని చేయుటకు వాచ్‌మెన్ కావలెను. సెల్: 99482 60575.

KNR బేకరీలో కంప్యూటర్‌పై బిల్లింగ్ చేయుటకు ఆపరేటర్స్ కావలెను. 7AM-1PM, 4 PM to 6.30 PM, జీతం 14,000. ఫ్రెషర్స్ కూడా. 9247500657

శ్రీ విట్టల్ ఏజెన్సీలో మమతా టాకీస్ పక్కన గల షాప్‌లో పని చేయుటకు అబ్బాయిలు/ అమ్మాయిలు కావలెను. సెల్: 94403 11201.

కరీంనగర్, కోతిరాంపూర్ వెంకటేశ్వర ఆటో స్టోర్ నందు పని చేయుటకు వర్కర్ కావలెను. అనుభవం అవసరం లేదు. ఆసక్తి ఉన్నవారు. సెల్: 98662 65478.

దేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత ఐ చెకప్ క్యాంప్ నిర్వహించుటకు ఉద్యోగ అవకాశాలు కలవు. సెల్: 99632 19252, 86884 66210.

కరీంనగర్‌లోని Sd boutique నందు స్టిచ్చింగ్ చేయుటకు లేడీ వర్కర్స్ కావలెను. సంప్రదించవలసిన నెం. 77802 33208.

ఆర్వీ డిజిటల్స్ - తిరుపతి నందు పనిచేయుటకు గ్రాఫిక్ డిజైనర్స్ (ఫోటోషాప్, కోరల్ డ్రా తెలిసినవారు), మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ✆ 86880 56789.

Exp. ఆయాలు / వార్డ్ బాయ్స్ నర్సులు కావలెను. జీతం: 21000/- నుండి 30,000/- వరకు ఇవ్వబడును. Hyd లో. Ph: 8096770770/ 9985601234.

Hydలోని ప్రముఖ టిఫిన్ సెంటర్‌లో స్టాల్ బాయ్స్, సూపర్‌వైజర్స్ (ఫ్రెష్/ Exp) కావలెను. జీ: 18K, 12 గం॥ ఫ్రీ వసతి + భోజనం. 96669 34949/99631 65905.

WANTED వందేభారత్ DEVELOPER'S 5-Crores Club లో జాయిన్ అవ్వడానికి హైదరాబాద్‌లో ఉన్న రియల్ ఎస్టేట్ సంస్థ మార్కెటింగ్ సిబ్బందిని ఆహ్వానిస్తుంది Fortuner Car, Villa, 1 Kg Gold 2 year's Time ✆ 77991 60000

WANTED హైదరాబాద్ లోని ఇబ్రహీంపట్నం దగ్గరలో ఉన్న మా ఫామ్ ల్యాండ్ లో రెండు కుటుంబాలు ఉన్నాయి. వారు వివిధ రకాల పనులు చేస్తుంటారు. ఆ కుటుంబాలు చేసే పనులు సూపర్‌వైజు చేయడానికి ఒక ఇంఛార్జ్ కావాలి. నెలకు జీతము 30,000. వయస్సు 25 నుండి 40 సం॥ లు, అర్హత - ఇంటర్మీడియట్, ఏదైనా రంగంలో ఇంచార్జ్ కానీ సూపర్వైజర్ గా కానీ పనిచేసిన అనుభవం ఉండాలి. ఇంటర్వ్యూ తేదీలు 31-08-26, 01-09-26 & 02-09-26, టైమింగ్స్: ఉ. 10 నుండి 6 సా. ఇంటర్వ్యూ కొరకు ఫొటోలు తీసుకొని రాగలరు. సంప్రదించండి : కామినేని హాస్పిటల్ దగ్గర, సూర్యోదయ కాలనీ, L.B.నగర్, హైదరాబాద్. Ph. 7842226933. Mail : hradmin@sribalajiads.in

MARKETING/ SALES

MED.REPs (Exp) Wanted as Working Partners, for Karimnagar & other areas. Use your Pharma Network for Profit Sharing. No Investment Required. Work at Your Convenience. Ph: 9849021488.

FACULTY/ TEACHERS

Wanted Teachers: Maths & Physical Science VIII - X Part Time (or) Full Time Karimnagar. Contact: 96420 00871

Wanted: Full Time High School Social Teacher at Veenadhari H/S. CPD, KNR. 94944 99771. Salary: 30k to 50k

Wanted Pre-Primary Teachers 1 Primary and 1 Pre-Primary. For a reputed School at Ramnagar Stage. Cell: 83411 24442.

DRIVERS

కరీంనగర్‌లోని ప్రముఖ ఏజెన్సీ కొరకు టాటా ACE/ ట్రాలీ ఆటో/బొలెరో ఆటో నడుపుటకు లైసెన్స్ బ్యాడ్జ్ కల్గిన ఆటోడ్రైవర్లు కావలెను. సంప్ర: సెల్: 98494 21365

R.R. గార్డెన్స్, పెద్దపల్లి. అనుభవం గల కారు డ్రైవర్ కావలెను. సెల్: 93999 68889

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

TG

(c) eenadu

మేమున్నాం.. మీకు తోడుగా... (10 AM TO 1 PM)

కరీంనగర్ - 8008573500
గంగాధర - 8008573508
మానకొండూర్-8008573527
హుజూరాబాద్-8008573514
కరీంనగర్ గ్రామీణ- 8008573536

? శంకరపట్నం: మండలంలోని కరీంపేట్ గ్రామ ప్రధాన రోడ్డుపై వరద నీరు నిలిచి ఇబ్బందులు పడుతున్నారు.- రాజు, గ్రామస్థుడు
✔ పరిశీలించి చర్యలు చేపడతాం- సుమన్, పంచాయతీ కార్యదర్శి
? వీణవంక: బేతిగల్‌లో రోడ్డు పక్కన ఇళ్ల మధ్యలో మురుగు నిల్వ ఉంది. - రాజయ్య, గ్రామస్థుడు
✔ సమస్యను పరిష్కరిస్తాం - నవీన్ కార్యదర్శి, బేతిగల్

చెత్తతో దుర్గంధం

హుజూరాబాద్ ప్రయాణ ప్రాంగణం నిత్యం రద్దీగా ఉంటుంది. ఈ ప్రదేశంలో వ్యర్థాలు కుళ్లిపోయి దుర్వాసన వస్తోంది. ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పలుమార్లు అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు. **-న్యూస్‌టుడే, హుజూరాబాద్ పట్టణం**

చోదకా.. ప్రమాదమని తెలియదా?

శంకరపట్నంలో రహదారిపై ఓ వాహనదారుడు తన వాహనానికి ఇనుప స్ప్రింగు కట్టి ప్రమాదకరంగా తీసుకెళ్లారు. దారిపై గీతలు పడటంతో ఇతర వాహన చోదకులకు ప్రమాదం పొంచి ఉన్నా ఏ మాత్రం పట్టింపు లేకుండా డ్రైవింగ్ చేశారు. ఇలా రెండు కిలో మీటర్ల మేర వెళ్లారు. **-న్యూస్‌టుడే, శంకరపట్నం**

ప్రహరీ నిర్మించరూ!

జమ్మికుంట ప్రభుత్వ జూనియర్ కళాశాలకు గేట్ నిర్మాణం లేదు. ప్రహరీ అసంపూర్తిగా ఉండటంతో పశువులు సంచరిస్తున్నాయి. ఇక్కడే ప్రైవేట్ వ్యక్తులు కార్లు, ద్విచక్రవాహనాలను నిలుపుతున్నారు. వెంటనే కళాశాలకు పూర్తి స్థాయిలో ప్రహరీ, మెయిన్ గేట్ ఏర్పాటు చేయాలని విద్యార్థులు కోరుతున్నారు. **-న్యూస్‌టుడే, జమ్మికుంట**

కుటుంబ సభ్యుల ద్వారా ధ్రువపత్రాల స్వీకరణ

ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(సర్) 2026 ప్రక్రియలో భాగంగా వృద్ధులు, దివ్యాంగులు, అనారోగ్యంతో ఉన్న వారు, ప్రవాస ఓటర్లకు జారీ చేసిన నోటీసుల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టారు. సంబంధిత ఓటర్ల తరఫున కుటుంబ సభ్యులు ఈఆర్‌వో, ఏఈఆర్‌వోల ఎదుట ప్రత్యక్షంగా హాజరై ధ్రువపత్రాలు, సమాచారం అందించేందుకు అనుమతిస్తున్నారు. వారు తీసుకొచ్చిన ధ్రువపత్రాలు జత చేసి అధికారుల ద్వారా సంతకాలు తీసుకొని కౌంటర్లలోని బీఎల్‌వోకు అందిస్తున్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కౌంటర్ వద్ద నిర్ణీత తేదీ ప్రకారం నోటీసులు అందుకున్న వారు విచారణకు హాజరవుతున్నారు. రద్దీ తగ్గుముఖం పట్టడం, అనివార్య కారణాలతో రాలేని వారి కోసం ప్రత్యేకంగా కౌంటర్లు కూడా ఏర్పాటు చేయడంతో సమస్యలు కాస్త తగ్గాయి. ఓటర్లకు ఇబ్బందులు లేకుండా తాగునీరు, కూలర్లు, వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. **-న్యూస్‌టుడే, కరీంనగర్ సుభాష్‌నగర్**

శుభ్రం చేశారు

ఈనాడు స్పందనకు వందనం

న్యూస్‌టుడే, జమ్మికుంట: జమ్మికుంట ప్రభుత్వ జూనియర్ కళాశాల కాలువ వద్ద గడ్డి పెరగడంతో 'ఈనాడు'లో శనివారం వార్త ప్రచురితమైంది. పుర పారిశుద్ధ్య విభాగం పర్యవేక్షకులు రమేశ్ సూచనతో సిబ్బంది గడ్డిని తొలగించి నీరు వెళ్లేలా చర్యలు తీసుకున్నారు. కళాశాల సమీపంలోని వినాయక మండపం వద్ద చెత్తను తొలగించారు.

దుర్శేడు ఉన్నత పాఠశాలలో ఆర్జేడీ తనిఖీ

కరీంనగర్ గ్రామీణం, న్యూస్‌టుడే: కరీంనగర్ గ్రామీణ మండలం దుర్శేడు జడ్పీ ఉన్నత పాఠశాలను శనివారం ఓపెన్ స్కూల్ సొసైటీ డైరెక్టర్, పీఎం శ్రీ పాఠశాలల జిల్లా పరిశీలకుడు లింగయ్య ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా రికార్డులను తనిఖీ చేశారు. ఉమ్మడి జిల్లా ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ రవీందర్, ఏఎస్‌వో మహేందర్, ఎంఈవో వాసవి, ప్రధానోపాధ్యాయుడు రత్నాకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

డంపింగ్ యార్డు తరలించాలని ధర్నా

నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

కార్పొరేషన్, న్యూస్‌టుడే: కరీంనగర్‌లోని డంపింగ్ యార్డును తరలించాలని తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో శనివారం నగరపాలక సంస్థ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ప్లకార్డులతో నినాదాలు చేశారు. నిరసనకారులను పోలీసులు బలవంతంగా ఠాణాకు తరలించారు. జిల్లా బాధ్యుడు గుంజపడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ.. నగరవాసుల ఆరోగ్యానికి, పర్యావరణానికి తీవ్ర ఇబ్బందికరంగా మారిందన్నారు. పాలకులు శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. పార్లమెంట్ ఇన్‌ఛార్జి లింగంపల్లి నాగరాజు, ఎం.తిరుపతి, చైతన్య, రమేశ్, కె.శ్రీనివాస్, రాజేందర్, డి.రమేశ్, వినీత్, రజ్వీ, సంగీతారెడ్డి, సల్మా, శిరీష, అపర్ణ ఉన్నారు.

పంట మార్పిడి, కూరగాయల సాగుపై అవగాహన

కరీంనగర్ కొత్తపల్లి, న్యూస్‌టుడే: కొత్తపల్లి మండలం కమాన్‌పూర్ రైతు వేదికలో ఉద్యానశాఖ, ఆత్మ సౌజన్యంతో శనివారం పంటమార్పిడి, కూరగాయల సాగు, ఆయిల్‌పామ్ పంటలపై రైతులకు శిక్షణ నిర్వహించారు. జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రం ఉద్యాన శాస్త్రవేత్త వేణుగోపాల్ మాట్లాడుతూ.. మునగ, బొప్పాయి వంటి తోటలను సాగు చేస్తే తక్కువ సమయంలోనే అధిక ఆదాయం పొందొచ్చన్నారు. ఉద్యాన అధికారి కె.స్వాతి, కమాన్‌పూర్ సర్పంచి మానస, ఏఈవో ఫరీద్, హెచ్‌ఈవో ప్రభాకర్ పాల్గొన్నారు.

మైనార్టీ యువకులకు ఉచిత శిక్షణ

కరీంనగర్ సాంస్కృతికం, న్యూస్‌టుడే: ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని మైనార్టీ యువతీయువకులకు ఎస్సై, కానిస్టేబుల్ ఉద్యోగాల కోసం ఉచిత శిక్షణ ఇప్పించాలని జమాతే ఇస్లామి హింద్ కరీంనగర్ శాఖ నిర్ణయించిందని ఆ శాఖ పట్టణ అధ్యక్షుడు సోయబ్ అహ్మద్ ఖాన్ ప్రకటించారు. శనివారం కరీంనగర్‌లో ఏర్పాటు చేసి విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పోలీసు నియామకాల్లో మైనార్టీలకు ప్రాతినిధ్యం కల్పించాలని ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. సెప్టెంబర్ 6న కరీంనగర్‌లో ఒక స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించి వంద మందిని ఎంపిక చేస్తామన్నారు. శిక్షణ తరగతుల కన్వీనర్ అజీజ్ మహమ్మద్, ప్రతినిధులు సుభాన్ పాషా, ముజామ్మిల్ ఇర్ఫాన్, రఫీక్ అహ్మద్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం శిక్షణ తరగతులకు సంబంధించిన గోడ పత్రికను ఆవిష్కరించారు.

గ్రంథాలయానికి రూ.55 వేల విరాళం

కరీంనగర్ కొత్తపల్లి, న్యూస్‌టుడే: కొత్తపల్లి మండల పరిధిలోని ఎలగందుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గ్రంథాలయంలో పుస్తకాల కొనుగోలు కోసం శనివారం కేంద్ర ప్రభుత్వ ఐటీ డిపార్ట్‌మెంట్ ఉద్యోగి వడ్లూరి సంజీవ్ రూ.55వేల విరాళం అందించారు. ప్రధానోపాధ్యాయులు తుమ్మ ఆనందం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

టీసీలు ఇవ్వడం లేదని ఆందోళన

జమ్మికుంట: ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు టీసీలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని జమ్మికుంటలోని ఓ ప్రైవేట్ జూనియర్ కళాశాల (విస్‌డమ్) వద్ద పలు విద్యార్థి సంఘాల నాయకులు శనివారం ఆందోళన చేశారు. కళాశాల వ్యవస్థాపకుడు డి.రవీందర్ మాట్లాడుతూ.. ద్వితీయ సంవత్సర విద్యార్థుల టీసీలను వారు ప్రవేశం పొందనున్న కళాశాలకు పంపిస్తున్నామని చెప్పారు. జి.సాయిరాం, అనిల్, ఎన్. హరీశ్ యాదవ్, శివ, సాయి, రాజు, కౌశిక్, వినయ్ పాల్గొన్నారు.

నటుడు నాగార్జున జన్మదిన వేడుకలు

జమ్మికుంటలో కేకు కోస్తున్న అభిమానులు

జమ్మికుంట న్యూస్‌టుడే: ప్రముఖ నటుడు అక్కినేని నాగార్జున జన్మదిన వేడుకలను శనివారం జమ్మికుంట అన్నపూర్ణ టాకీస్ వద్ద అక్కినేని ఫ్యాన్స్ అసోసియేషన్ పట్టణ అధ్యక్షుడు డాన్ రమేశ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. పుర కౌన్సిలర్ కొలుగూరి సురేశ్ ముఖ్య అతిథిగా హాజరై కేకు కోశారు. చందు, శ్రీకాంత్, శ్రీనివాస్, రాజేశ్ పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికుల నియామకం తీరుపై నిరసన

సమావేశానికి వస్తున్న రవీందర్‌సింగ్

కార్పొరేషన్, న్యూస్‌టుడే: పారిశుద్ధ్య కార్మికుల నియామకం తీరును నిరసిస్తూ మాజీ మేయర్, కార్పొరేటర్ రవీందర్ సింగ్ శనివారం కౌన్సిల్ సమావేశానికి ఆప్రాన్ వేసుకొని వచ్చారు. కార్యాలయ ఆవరణలో విలేకరులతో మాట్లాడుతూ నెల రోజులకు ఒకసారి నిర్వహించాల్సిన కౌన్సిల్ సమావేశాన్ని మూడు నెలల తర్వాత ఏర్పాటు చేశారని, దీనికి కారణం అవినీతిలో కూరుకుపోవడమేనని విమర్శించారు. పారిశుద్ధ్య కార్మికుల నియామకంలో రూ.కోట్లలో అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు.

ఎంసీఏలో స్పాట్ అడ్మిషన్లు

కరీంనగర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: తెలంగాణ ఉన్నత విద్యా మండలి జారీ చేసిన నోటిఫికేషన్ మార్గదర్శకాల ప్రకారం శాతవాహన విశ్వవిద్యాలయ సైన్స్ కళాశాలలో 2026-27కు ఎంసీఏలో స్పాట్ అడ్మిషన్లను సెప్టెంబరు 2న నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ రమాకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంసీఏలో ప్రవేశం పొందని అభ్యర్థులు, టీజీఐసీఈటీ-2026లో అర్హత సాధించిన, సాధించని వారు అర్హులేనన్నారు. ఒరిజినల్ సర్టిఫికెట్లు, ఒక సెట్ జిరాక్స్ కాపీలతో అవసరమైన ఫీజుతో కళాశాలలో హాజరు కావాలని పేర్కొన్నారు.

ఆకట్టుకున్న ప్రదర్శనలు

కరీంనగర్ విద్యావిభాగం, న్యూస్‌టుడే: జ్యోతినగర్‌లోని ఎక్స్‌ప్లోరికా ప్రీమియం పాఠశాలలో శనివారం 'సహజ వనరులతో సమృద్ధిగా ఉన్న మన భూగ్రహం' అంశంపై నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులు తయారు చేసిన నమూనాలు ఆకట్టుకున్నాయి. గ్రహం పనితీరు, వనరులు పొందడం, వినియోగం తదితర అంశాలను చక్కగా ప్రదర్శించారు. పాఠశాల ఛైర్మన్ డాక్టర్ ఇ.ప్రసాదరావు, డైరెక్టర్లు రష్మితప్రసాద్, ప్రసూన, రాకేశ్, ప్రాచీ, అనూకర్‌రావు, ప్రసాద్‌రావు, వినోద్‌రావు, ప్రిన్సిపల్ శర్మిష్ఠ, సమన్వయకర్త ప్రియాంక, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎల్‌నినో.. పంట ఏమవునో?

వీణవంక మండలంలో పత్తి పంట

ఎదుగుదల లోపించిన పత్తి

న్యూస్‌టుడే, వీణవంక

ఎల్‌నినో ప్రభావం పత్తి పంటపై తీవ్ర ప్రభావం చూపిస్తోంది. వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో ఆశించిన దిగుబడి వచ్చేలా లేదు. చాలా ప్రాంతాల్లో పత్తి పంటలో ఎదుగుదల లోపించింది. దీంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

45 వేల ఎకరాల్లో సాగు

గతేడాది జిల్లాలో 46 వేల ఎకరాల్లో పత్తి సాగు చేశారు. ఈ ఏడాది 45 వేల ఎకరాల్లో పంట వేశారు. వీణవంక మండలంలో 3480 ఎకరాల్లో సాగు చేయగా 80 శాతానికి పైగా వర్షాధార పంటే కావడం రైతులను ఆందోళనకు గురి చేస్తోంది. జిల్లాలో ఎస్సారెస్పీ కాలువల ద్వారా వచ్చే నీటితోనే పంటలు పండిస్తారు. ప్రస్తుతం పత్తికి నీరు అవసరం ఉంది. వర్షాలు లేక ఎండిపోయే పరిస్థితి ఏర్పడింది.

ఏడెకరాలు కౌలుకు తీసుకున్నా

వల్భాపూర్‌లో ఏడెకరాల భూమిని కౌలుకు తీసుకుని పత్తి సాగు చేశాను. ఈ ఏడాది వర్షాలు లేకపోవడంతో ఆలస్యంగా విత్తనాలు పెట్టాం. పత్తి ఎదుగుదల తక్కువగా ఉంది. పెట్టుబడి ఖర్చు బాగా పెరిగింది. దిగుబడి తక్కువ వచ్చే అవకాశం ఉంది. **- గాదే రాజేందర్ రైతు వల్భాపూర్**

ఎస్సారెస్పీ నీటిని విడుదల చేయాలి

వల్భాపూర్ గ్రామంలో సొంత భూమిలో రెండు ఎకరాలలో పత్తి వేశాను. గతేడాది ఎకరాకు పది క్వింటాళ్ల దిగుబడి వచ్చింది. ఈ ఏడాది దోమ, ముడత తెగుళ్లు ఎక్కువయ్యాయి. వారబంధీగా ఎస్సారెస్పీ నీరు విడుదల చేస్తే ఉపయోగంగా ఉంటుంది. **- బుడిగె రాములు రైతు**

చల్లూరు పాఠశాలలో డీఈవో విచారణ

విచారణ జరుపుతున్న డీఈవో చైతన్య జైనీ

వీణవంక: చల్లూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ముందు స్థలంలో కొందరు గదులు వేసుకుని వ్యాపారాలు నిర్వహించుకుంటున్న విషయంపై డీఈవో చైతన్య జైనీ శనివారం విచారణ జరిపారు. దాదాపు 23 మంది గదులు నిర్మించుకుని 30 ఏళ్లుగా వ్యాపారాలు చేసుకోవడంపై పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయుడు ముదుగంటి రఘునాథరెడ్డి ఫిర్యాదు చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు డీఈవో విచారణ జరిపారు. నివేదికను కలెక్టర్‌కు అందించనున్నట్లు తెలిపారు.

ఎఫ్ఎల్ఎన్‌లో జిల్లాను అగ్రగామిగా నిలపాలి

కరీంనగర్ విద్యావిభాగం, న్యూస్‌టుడే: ఎఫ్ఎల్ఎన్ ప్రగతిలో రాష్ట్రంలో జిల్లాను అగ్రగామిగా నిలిపేందుకు సమష్టి కృషి చేయాలని డీఈవో చైతన్య జైని పిలుపునిచ్చారు. కరీంనగర్‌లో శనివారం ఎంఈవోలు, స్కూల్ కాంప్లెక్స్‌ల ప్రధానోపాధ్యాయులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడుతూ సబ్జెక్టుల సామర్థ్యాల్లో జిల్లా స్థాయిలో కాంపిటెంట్, నాన్ కాంపిటెంట్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల ప్రగతిపై పరిశీలించాలని సూచించారు. సమగ్ర శిక్షా సెక్టోరల్ అధికారులు అశోక్‌రెడ్డి, శ్రీనివాస్, ఎం.శ్రీనివాస్, ఉమ్మడి పరీక్షల బోర్డు కార్యదర్శి భగవంతయ్య, జిల్లా సైన్స్ అధికారి సి.హెచ్.జయపాల్‌రెడ్డి, అకడమిక్ ప్యానెల్ తనిఖీ బృందాల సభ్యులు పాల్గొన్నారు.

ధరలు పెంచడం సరికాదు

కరీంనగర్ కొత్తపల్లి, న్యూస్‌టుడే: ప్రజల బలహీనతే అదునుగా ఆరు నెలలకోసారి కరీంనగర్ డెయిరీ యాజమాన్యం పాలు, పెరుగు ధరలు పెంచడం సరికాదని సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు ప్రకటనలో ఆరోపించారు. దీనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. డెయిరీలో పని చేసే కార్మికులకు కనీస వేతనాలు చెల్లించడం లేదని మండిపడ్డారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా మా క్లయింటు గారు క్రింది షెడ్యూలు ఆస్తిని శివపల్లి రాజేశం, తండ్రి: కీ.శే.వెంకటయ్య, నివాసం: ప్లాటు నెం. 321, జనప్రియ అర్కేడియ, కౌకూర్, అల్వాల్, సికింద్రాబాద్ గారి నుండి ఖరీదు చేయుటకు విక్రయ ఒప్పందం కుదుర్చుకుని కొంత డబ్బు బయానాగా చెల్లించినారు. లోగడ శివపల్లి రాజేశం గారు ఇట్టి షెడ్యూల్ ఆస్తిని 1. మహమ్మద్ మునావర్, 2. మహమ్మద్ జహనబి @ మొహమ్మద్ జైతున్, 3. మొహమ్మద్ ఆబీల్, 4. ఆఫ్రీన్ సుల్తానా, 5. అస్మత్ సుల్తానా, 6. నేహా సుల్తానా, అందరి నివాసం కరీంనగర్ గార్ల నుండి రిజిష్టర్ విక్రయ దస్తావేజు నెం. 2941/2024, తేది 23-03-2024 జాయింట్ సబ్ రిజిస్ట్రార్, కరీంనగర్ గారి ద్వారా ఖరీదు చేసియున్నారు.

షెడ్యూల్ ఆస్తి వివరములు: సర్వే నెం. 1130/H, విస్తీర్ణం 178.88 చ.గ.లు లేదా 150.25 చ.మీ.లలో గల గూనకప్పు ఇల్లు నెం. 7-1-513 (కొత్తది), 7-1-338 మరియు 7-1-434 (పాతది) మంకమ్మతోట, కరీంనగర్ పట్టణంలో గల దానికి హద్దులు: తూర్పు: 30 ఫీట్ల రోడ్, పడమర: పొన్నం రామయ్య గారి ఇల్లు నెం. 7-1-548, ఉత్తరం: సబిత కాళిదాసు గారి ఇల్లు నెం. 7-1-512, దక్షిణం: శ్రీసాయి అవెన్యూ అపార్ట్‌మెంట్, ఇ.నెం. 7-1-514. కావున పై విక్రయ ఒప్పందం పైన ఎవరికైనా అభ్యంతరములు ఉన్న యెడల వ్రాతపూర్వక ఆధారాలతో (7) రోజులలో క్రింది చిరునామాలో గల వారికి తెలుపగలరు. గడువు తదుపరి వచ్చిన అభ్యంతరములు చెల్లనేరవు.

సం/-, **జె.వేణుగోపాల్‌రావు**
జె.రాహుల్, అడ్వకేట్స్
ఇ.నెం. 2-8-176, సర్కస్‌గ్రౌండ్ వెనుక ముకరంపుర, కరీంనగర్.
98492 93031, 9704506621

అల్ఫోర్స్ ఈ టెక్నో పాఠశాలలో.. పరుగుపందెంలో పాల్గొన్న విద్యార్థులు

జూడో పోటీలను ప్రారంభిస్తున్న అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి

జమ్మికుంట గాంధీచౌక్ వద్ద కేకు కోస్తూ..

ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం

జిల్లా వ్యాప్తంగా శనివారం జాతీయ క్రీడా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో క్రీడా పోటీలు నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. హాకీ దిగ్గజం ధ్యాన్‌చంద్ సేవలను గుర్తు చేసుకున్నారు. **- న్యూస్‌టుడే, బృందం**

చొప్పదండి జడ్పీ పాఠశాలలో.. విద్యార్థిని అభినందిస్తున్న విద్యాశాఖ రాష్ట్ర అదనపు సంచాలకులు లింగయ్య

కాంగ్రెస్ పాలనపై భారాస పోరుబాట

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బాలకిషన్

మానకొండూర్, న్యూస్‌టుడే: కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా చేపట్టే నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ తెలిపారు. మానకొండూర్‌లోని ఓ వేడుక మందిరంలో భారాస ముఖ్య నాయకుల సమావేశం శనివారం జరిగింది. ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తి అవుతున్న సందర్భంగా ఆందోళనలు ఉంటాయని వెల్లడించారు. కార్యక్రమంలో భారాస జిల్లా అధ్యక్షుడు జీవీ.రామకృష్ణారావు, నాయకులు శేఖర్‌గౌడ్, దేవేందర్‌రెడ్డి, రమేష్, వెంకన్న, శ్రీనివాస్‌రెడ్డి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

గంగాధర, న్యూస్‌టుడే: బూర్గుపల్లిలో నియోజకవర్గ భారాస నాయకులతో మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ సమావేశం నిర్వహించారు. పోరుబాట ప్రారంభించి వారం రోజుల పాటు నిరసనలు చేస్తామన్నారు.

'నియోజకవర్గంలో అరాచక పాలన'

మానకొండూర్(తిమ్మాపూర్): నియోజకవర్గంలో అరాచక పాలన నడుస్తోందని మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఆరోపించారు. తిమ్మాపూర్‌లో శనివారం ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో తాను తెచ్చిన నిధులతో రోడ్డు ప్రారంభిస్తే ఇప్పటికీ పూర్తి చేయలేదన్నారు. రూ.5 కోట్ల నిధులు మంజూరు చేసినట్లయితే రహదారి త్వరగా పూర్తవుతుందన్నారు. స్థానిక ఎమ్మెల్యే యువజన సంఘాలను రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందుతున్నారని ఆరోపించారు.

నిరసన తెలుపుతున్న నాయకులు

బకాయిల విడుదలకు డిమాండ్

తెలంగాణచౌక్ (కరీంనగర్), న్యూస్‌టుడే: ఫీజుల బకాయిల విడుదల్లో ప్రభుత్వం జాప్యం చేస్తోందని భాజపా జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం మండిపడ్డారు. శనివారం కరీంనగర్‌లో భాజపా జిల్లా శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ చౌక్‌లో నిరసన తెలిపారు. ముఖ్యమంత్రి దిష్టిబొమ్మ దహనం చేసేందుకు యత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. పార్టీ జిల్లా మాజీ అధ్యక్షుడు బాస సత్యనారాయణరావు, నాయకులు తాళ్లపల్లి శ్రీనివాస్‌గౌడ్, ఇనుగొండ నాగేశ్వర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, గుగ్రాల వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

గిడుగు రామమూర్తి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న అధ్యాపకులు, విద్యార్థులు

జమ్మికుంట: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో..

తెలుగు భాషను పరిరక్షించుకుందాం

కరీంనగర్ గ్రామీణం, న్యూస్‌టుడే: నగునూరులోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో శనివారం తెలుగు భాషా దినోత్సవాన్ని నిర్వహించారు. తెలుగు భాషను పరిరక్షించుకోవాలని ప్రిన్సిపల్ మాలతి పేర్కొన్నారు. గిడుగు రామమూర్తి చిత్రపటానికి నివాళులర్పించారు. తెలుగు శాఖ అధ్యక్షుడు ఎర్రోజు వెంకటేశ్వర్లు, వైస్ ప్రిన్సిపల్ పద్మజ, తెలుగుశాఖ అధ్యాపకులు కవిత, రేణుక పాల్గొన్నారు.

జమ్మికుంట, న్యూస్‌టుడే: జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు భాషా దినోత్సవాన్ని ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ డాక్టర్ కె.గణేశ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

నోటీసుల పంపిణీ వేగవంతం చేయాలి

కరీంనగర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ నోటీసుల పంపిణీ వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి ఆదేశించారు. శనివారం ఆయన హైదరాబాద్ నుంచి ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లు, జిల్లాల ఎన్నికల అధికారులతో 'సర్'లో నోటీసుల జారీ, పరిష్కార చర్యలపై సమీక్షించారు. కరీంనగర్ నుంచి కలెక్టర్ చిత్రామిశ్రా వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.

కెరీర్ ప్లానింగ్ వివరాలు ప్రదర్శిస్తూ..

ప్రణాళికతోనే ఉన్నత స్థానాలకు

చొప్పదండి: విద్యార్థి దశనుంచే సరైన ప్రణాళికతో ముందుకు సాగితేనే ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చని హైదరాబాద్ సీబీఐటీ కళాశాల ప్రొఫెసర్ రామకృష్ణ అన్నారు. శనివారం నవోదయ విద్యాలయంలో డిజైన్ థింకింగ్ అండ్ ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ అనే అంశంపై నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇంటర్మీడియట్ తర్వాత విద్యార్థులకు ఉన్న సరికొత్త కెరీర్ అవకాశాలను వివరించారు. ప్రధానాచార్యులు బ్రహ్మానందరెడ్డి పాల్గొన్నారు.

పబ్లిక్ నోటీస్

ఇందుమూలంగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా మా క్లయింటు శ్రీ కొమిరె వేణుగోపాల్, S/o. వీరయ్య, R/o. సీతారాంపూర్, కొత్తపల్లి, Dist: కరీంనగర్ గారు, తన ఆస్తి దస్తావేజులతో సీతారాంపూర్ నుండి కరీంనగర్‌కు పోవుచుండగా, మార్గమధ్యలో ఒరిజినల్ రిజిస్ట్రేషన్ దస్తావేజు నెంబర్ 5160/2006 గలది పోయినది. ఇట్టి విషయమై కొత్తపల్లి పోలీస్ స్టేషన్‌లో అప్లికేషన్ ఇచ్చినారు. పోలీస్ వారు విచారణ చేసి సదరు ఒరిజినల్ దస్తావేజు నెంబర్ 5160/2006 పోయినట్లు ధృవీకరణ పత్రము ఇచ్చినారు.

కావున సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా పై దస్తావేజు ఎవరికైనా దొరికినా, దుర్వినియోగం చేసినా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోగలము. సదరు ఒరిజినల్ దస్తావేజు పోయినట్లు గమనించగలరు.

Sd/-, **R.Shyamsundar Reddy**
Advocate, Karimnagar.
Cell: 98491 06110

విధుల్లో ఉండగా ఆర్టీసీ డ్రైవర్‌కు గుండెపోటు

జగిత్యాల: విధుల్లో ఉండగా ఆర్టీసీ డ్రైవర్ గుండెపోటుతో స్టీరింగ్‌పై పడిపోయారు. శనివారం మద్దునూరు నుంచి జిల్లా కేంద్రానికి వస్తుండగా.. డ్రైవర్ లక్ష్మణ్‌కు ఒక్కసారిగా గుండెపోటు రావడంతో బస్సును రోడ్డు పక్కన ఆపి స్టీరింగ్‌పై పడిపోయారు. ప్రయాణికులు గమనించి వెంటనే అంబులెన్స్‌కు సమాచారం ఇచ్చారు. అంబులెన్స్ రాకపోవడంతో ఓ ప్రైవేటు వాహనంలో హుటాహుటిన ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతున్నారు. ప్రాణపాయ స్థితిలోనూ సమయస్ఫూర్తితో వ్యవహరించడంతో ప్రయాణికులకు ప్రమాదం తప్పింది. లక్ష్మణ్ మరో రెండురోజుల్లో ఉద్యోగ విరమణ పొందనున్నారు.

అధికారుల తీరుపై దళిత నాయకుల ఆగ్రహం

శంకరపట్నం: ప్రతి నెల చివరి వారంలో నిర్వహిస్తున్న పౌర హక్కుల దినోత్సవం కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు హాజరు కాకపోవటంపై దళిత సంఘాల నాయకులు మండిపడ్డారు. కరీంపేట్‌లో సర్పంచి శ్రీలత అధ్యక్షతన శనివారం నిర్వహించిన పౌరహక్కుల దినోత్సవ సమావేశానికి పలు శాఖల మండల స్థాయి అధికారులు గైర్హాజరయ్యారు. దీనిపై దళిత నాయకులు శ్రీనివాస్, నర్సయ్య ఓదెలు మాట్లాడుతూ.. తూతూ మంత్రంగా సమావేశం నిర్వహిస్తూ దళితుల పట్ల అధికారులు వివక్ష చూపుతున్నారని ఆరోపించారు.

2 ఎల్ కాల్వ రద్దు చేయాలని తీర్మానం

గన్నేరువరం: గునుకుల కొండాపూర్‌లో డీ14 ఉప కాలువకు అనుసంధానంగా నిర్మించనున్న 2ఎల్ కాలువను రద్దు చేయాలని గ్రామ సభలో తహసీల్దార్ నరేందర్ సమక్షంలో గ్రామస్థులు తీర్మానం చేశారు. సర్పంచి అజయ్‌వర్మ తదితరులు పాల్గొన్నారు.

కష్టపడిన కార్యకర్తలకే ప్రాధాన్యం

చిగురుమామిడి: పార్టీ అభివృద్ధికి కృషి చేసిన కార్యకర్తలకే ప్రాధాన్యత ఉంటుందని భారాస మాజీ ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ చెప్పారు. చిగురుమామిడి మండలం రేకొండ, చిగురుమామిడి, రామంచ, సీతారాంపూర్ గ్రామాల్లో ఇటీవల పలువురు మృతి చెందగా శనివారం వారి కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. నాయకులు అంజయ్య, కృష్ణమాచారి, రాజిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

గొర్రె పొట్టేలును ఎత్తుకెళ్లిన దుండగులు

శంకరపట్నం: వంకాయగూడెం గ్రామానికి చెందిన పొన్నం రాజయ్యకు సంబంధించిన గొర్రె పొట్టేలు చోరీకి గురైంది. దాని విలువ రూ.18వేల వరకు ఉంటుందన్నారు. ఠాణాలో ఫిర్యాదు చేసినట్లు బాధితుడు తెలిపారు.

విద్యార్థులకు నగదు పురస్కారాలు

జమ్మికుంట: పదో తరగతి వార్షిక పరీక్షల్లో అధిక మార్కులు సాధించిన జమ్మికుంటలోని ఆబాది జడ్పీ పాఠశాల విద్యార్థులకు పూర్వ విద్యార్థులు నగదు పురస్కారాలను శనివారం అందేశారు. విద్యార్థులు డి.సాక్షిత రూ.5 వేలు, డి.రణవర్ధన్ రూ. 3 వేలు, ఎం.అక్షితకు 2 వేలు నగదు, ప్రశంసా పత్రాలను పూర్వ విద్యార్థులు పి.వెంకట్‌రెడ్డి, ఎం.విజయ్‌ప్రకాష్, డాక్టర్ కె.లింగారెడ్డి, అయిత శ్రీనివాస్, ఎ.సురేశ్‌లు అందజేశారు.

నేడు భగవద్గీత శ్లోక పఠన పోటీలు

కరీంనగర్ సాంస్కృతికం: ప్రపంచ సంస్కృత దినోత్సవం సందర్భంగా కరీంనగర్ సప్తగిరి కాలనీ కోదండరామస్వామి ఆలయ ప్రాంగణంలో ఈ నెల 30న ఉదయం 9 గంటలకు భగవద్గీత శ్లోక పఠన పోటీలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి తెలిపారు. 5వ తరగతి లోపు వారు ఒక గ్రూప్, 6-10 తరగతి వరకు మరో గ్రూప్‌గా చేసి పోటీలు నిర్వహిస్తామని తెలిపారు.

సమావేశ మందిరంలో పని చేయని మైకులు

సుభాష్‌నగర్, న్యూస్‌టుడే: నగరపాలక కార్యాలయంలో శనివారం జరిగిన సాధారణ సర్వసభ్య సమావేశంలో కార్పొరేటర్లు కూర్చునే సీట్లపై పలు చోట్ల మైకులు పని చేయలేదు. కేబుల్ తెగిపోవడంతో 44వ నంబరు టేబుల్ నుంచి చేతి మైకు ద్వారానే కార్పొరేటర్లు మాట్లాడినట్లు సమాచారం. వచ్చే సమావేశంలోగా మరమ్మతులు చేయాలని కార్పొరేటర్లు కోరుతున్నారు.